విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు


# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక


టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం | 23-04-2025 | సంపుటి : 11 | సంచిక : 93 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## అమిత్ షాతో భేటీ అయిన సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చిలు (ఐవఎ ఆవలవశ్రీనీజూఎవనిబి ఎబబబీవబ) జరుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షా (ంఎతిబి ూఞ్రజీష్ట్ర)తో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్టానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. అంతకుముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు, నిధులు ఇతర అంశాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. సిఆర్ పాటిల్తో భేటీ అనంతరం కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మెగావాల్తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో బాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని, ఏపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్తో చంద్రబాబు భేటి అయ్యారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చలు జరిపారు. దాదాపు గంటపాటు పీయూష్ గోయల్తో చంద్రబాబు చర్చలు జరిపారు.కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి తన అధికారిక నివాసం 1 జన్పథ్కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేశారు. మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్కు ఘనస్వాగతం లభించింది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వారికి? స్వాగతం పలికారు. అప్పలనాయుడు, ఆయన సతీమణి ప్రభా నాయుడు అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశానికి పార్లమెంటే అత్యున్నతం..దీనికి అతీతంగా ఏదీ లేదు

సుప్రీంకోర్టుకు సంబంధించి భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆయన మరోసారి తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం అత్యున్నతమైనదని, దానిని మించిన అధికారం లేదని ఆయన మంగళవారం అన్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ హద్దులు మించిన చర్యలపై ఆయన మళ్లీ ప్రస్తావించారు. పార్లమెంటు అత్యున్నత స్థానం కలిగిన సంస్థ అని. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే రాజ్యాంగ రూపురేఖలను నిర్ణయించే హక్కును కలిగి ఉంటారని తెలిపారు. రాజ్యాంగంపై వారికే తుది హక్కు ఉంటుందన్నారు. ఎవ్వరూ దానికంటే పై స్థాయిలో ఉండలేరని జగదీప్ ధన్ఖర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.రాజ్యాంగం ఎలా ఉండాలో, అందులో ఎలాంటి సవరణలు చేయాలో నిర్ణయించుకునే పూర్తి హక్కు ఎంపీలకు ఉందని ఆయన అన్నారు. దీని కంటే పైన ఎవరూ లేరన్నారు. సుప్రీంకోర్టుపై




ఉపరాష్ట్రపతి చేసిన వ్యాఖ్యలను ఒక వర్గం ప్రజలు విమర్శిస్తున్న తరుణంలో ఉపరాష్ట్రపతి చేసిన ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండటంపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.ఇప్పుడు సుప్రీంకోర్టు రాష్ట్రపతిని ఇచ్చిన కాలపరిమితిలో పని చేయమని అడుగుతోంది. బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని కోరుతోంది. రాష్ట్రపతి నిర్ణయం తీసుకోకపోతే బిల్లులు అమలు చేయబడినట్లుగా పరిగణించబడతాయని కోర్టు చెబుతోంది. పరిస్థితి ఎలా ఉందంటే, కోర్టు స్వయంగా పార్లమెంటును నడపాలని కోరుకుంటుంది. తమిళనాడు కేసులో తీర్పు ఇస్తూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అధికారాలను కోర్టు ఉపయోగించుకుంది.

## ఉగ్ర హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు: అమిత్‌షా




న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (ంఎతిబి ూఞ్రజీష్ట్ర) ఖండించారు. ఈ ఘతుకానికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలను చవిచూస్తున్నారని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శ్రీనగర్ వెళ్తున్నట్టు చెప్పారు."పహల్గా?ంలో టూరిస్టులపై ఉగ్రదాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారికి విడిచిపెట్టే ప్రసక్తి లేదు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధానమంత్రి మోదీకి వివరించాను. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం జరిపాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నాను" అని అమిత్‌షా ఒక ట్వీట్లో తెలిపారు.రాజ్నాథ్ సింగ్ స్పందన హహల్గాంలో ఉగ్రదాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురించేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. అమాయక పౌరులపై దాడి పిరికిపందల చర్య అని అన్నారు. బాధిత కుటుంబాలను తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..




సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝూ, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## మీ ఉద్యోగాలు, జీతాలు సేఫ్.. విధుల్లోకి చేరండి: మమత

కోల్‌కతా: సుప్రీంకోర్టు తీర్పుతో ఉద్యోగ నియామకాలు రద్దయిన వేలాది మంది టీచర్లకు మరోసారి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భరోసా ఇచ్చారు. నిరసనలకు దిగిన టీచర్లు తిరిగి విధుల్లోకి చేరాలని కోరారు. వారి వేతనాలకు తమ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉద్యోగాలు కోల్పోయిన వేలాది మంది టీచర్లు పశ్చిమబెంగాల్‌లోని సాల్ట్ లేక్‌లో ఉన్న స్కూల్ సర్వీస్ కమిషన్ (డబ్ల్యూబీఎస్ఎస్సీ) కార్యాలయం వెలుపల నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మరోసారి వారికి ప్రభుత్వ హామీని గుర్తు చేశారు. "ఎవరు కళంకితులు, ఎవరు కాదనే విషయంలో ఎవరూ ఆందోళన పడకండి. మీ ఉద్యోగం మీకు ఉందా? సకాలంలో జీతాలు వస్తున్నాయా అనేదే ఆలోచించండి. కళంకితులు, కళంకితులు కాని వారి జాబితా ప్రభుత్వం వద్ద, కోర్టుల వద్ద ఉంది" అని ఆమె తెలిపారు."ప్రస్తుతానికి మీ ఉద్యోగాలకు ధోకా లేదు. మీకు జీతాలు అందుతాయి. దయచేసి మీమీ స్కూళ్లకు వెళ్లండి. క్లాసులు తీసుకోండి. గత రాత్రి నుంచి ఈ మాట నేను చాలా సార్లు చెప్పాను. మేము మీ వెంటే ఉంటాం" అని సీఎం హామీ ఇచ్చారు. ఉద్యోగాలు కోల్పోయిన గ్రూప్ సి, గ్రూప్ డి సిబ్బందికి సంబంధించి రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేస్తామని, అప్పటి వరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆమె కోరారు. ఇటీవల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న ముర్షిదాబాద్‌లో వే మొదటివారంలో పర్యటిస్తానని కూడా సీఎం ప్రకటించారు.




## కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి: ఏపీలో ఒక భయాన్ని సృష్టించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రజాసమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి గురించి ప్రజల్లోకి రాకుండా ఈ ప్రభుత్వం తాపత్రయం పడుతోందని విమర్శించారు. ఇవాళ (మంగళవారం) పీఏసీ సమావేశంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొని మాట్లాడారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులను అరెస్టు చేయడం పరాకాష్టకు నిదర్శనమని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఇదే కేసులో మరో ఇద్దరు పోలీసుల అధికారుల పట్ల ప్రభుత్వం తీరును కోర్టు తప్పుబట్టిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తుచేశారు. మొదటిసారిగా ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నానని అన్నారు. చరిత్రలో తొలిసారిగా ఒక మనిషిని ఇబ్బంది పెట్టడానికి, ఇరికించడానికి సాక్ష్యాలు సృష్టిస్తున్నారని.. దీనికోసం మనుషులను భయపెడుతున్నారని ఆరోపించారు. వారిని ప్రలోభపెట్టి, భయపెట్టి, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడంలేదని.. వ్యవస్థలన్నీ దిగజారిపోతున్నాయని విమర్శలు చేశారు.



## తప్పు చేస్తే చట్టప్రకారం చర్యలు.. హోం మంత్రి అనిత వార్నింగ్

అమరావతి: తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి అనిత చెప్పారు.వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని హెంమంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు కూడా జైలుకు వెళ్లారని చెప్పారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదని అన్నారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని



తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

# సంపాదకీయం

బుధవారం 23-04-2025

## రిచ్ రిచ్చర్... పూర్... పూరర్...

నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి.దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్దుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు.దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు.ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది.2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది.దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది.చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు.

# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్...

న్యూయార్క్, ఏప్రిల్ 22, ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చేపట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారుతున్నాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు.వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి.

పెన్సిల్వేనియా, మకుంగీ: మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు.

వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్.

మేరీల్యాండ్, హేగర్స్రా?టన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్.

ఈ కర్మాగారాలు భారీ?డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి.



అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు.అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు.వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్పటికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# వేసవి సెలవుల్లో సర్కారీ స్కూళ్ల అడ్మిషన్లు




హైదరాబాద్, ఏప్రిల్ 22, ( ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విషయమై సర్కార్ దృష్టిసారించింది. వేసవి సెలవుల్లో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లా ల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతున్నారు.గతంలో జూన్ 12 నుంచి బడిబాట నిర్వహించేవారు. గతేడాది జూన్ 6 నుంచి ప్రకటించారు. ఈసారి అనధికారికంగా ఉ పాధ్యాయులే స్వచ్ఛందంగా పైఅధికారుల అనుమతి తీసుకొని ముందస్తు బడిబాట చేపడుతు న్నారు.ఏప్రిల్ రెండో వారం నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రైవేట్ స్కూళ్ల యాజ మాన్యాలు గ్రామగ్రామాన తిరుగుతూ అడ్మిషన్లు చేపడుతుండటంతో ప్రైవేట్‌కు పోటీగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం ఇంటింటికీ తిరిగి సర్కార్ బడుల పట్ల ఆకర్షితులయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రైవేట్ బడుల్లో చేరితే వేలల్లో ఫీజులుంటాయని, అదే సర్కార్ బడుల్లో చదివిస్తే ఆ డబ్బులు ఆదా చేసుకోవచ్చని.. భవిష్యత్తులో పిల్లల పైచదువులకు ఉపయోగపడతాయని తల్లిదండ్రులకు వివరిస్తున్నారు.విద్యాశాఖ పరిధిలోని స్థానిక సంస్థల, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. గత పదేండ్లలో ఏకంగా 8 లక్షల మంది లక్షల మంది విద్యార్థులు తగ్గారు. 2014-15లో 24.85 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో ఉండగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 16.86 లక్షలకు పడిపోయింది. 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే 2024-25లో మొత్తం 2,63,094 మంది విద్యార్థులు తగ్గారు.వీరిలో ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిలో 64,830 మంది, ఉన్నత పాఠశాలల స్థాయిలో 76,564 మంది ఉన్నారు. ఇక ప్రాథమిక పాఠశాలల్లో ఏకంగా 1,21,700 మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఈక్రమంలోనే ఎన్‌రోల్‌మెంట్ పెంచేలా ఈసారి అధికారిక బడిబాటకు ముందే ఉపాధ్యాయులు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు కలిసి తల్లిదం డ్రులను, పిల్లలను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు.

× ప్రభుత్వ పాఠశాలల గురించి అవగాహన కల్పించడం.

× ఉచితంగా నాణ్యమైన విద్య, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫారమ్‌లు పంపిణీ గురించి వివరించడం.

×తల్లిదండ్రులు, పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి చెప్పడం.

× చదువుకు దూరమైన పిల్లలను బడుల్లో చేర్చడం.

× సర్కారు బడుల్లో చదువుకున్న వాళ్లు గొప్ప వాళ్లయ్యారని వారి చరిత్రను తెలపడం.

× ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగి జావ, మధ్యాహ్నం భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం విద్య గురించి వివరించడం.

× సొంత భవనాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆట స్థలం లాంటి ఇతరత్ర సౌకర్యాల గురించి పేర్కొనడం.

# భర్తలను చంపేస్తున్నారు...

### మహిళలకు ఏమైంది...

హైదరాబాద్, ఏప్రిల్ 22, ఈ మధ్య తెలుగు రాష్ట్రాలతో పాటు.. దేశవ్యాప్తంగా కొందరు పురుషులు వారి భార్యలకు బలయ్యారు. అయితే భార్యల చేతిలో.. లేకపోతే కాంట్రాక్ట్ కిల్లర్స్ చేతిలో భర్తలు చనిపోయారు. కొందరు ప్రాణాలతో భయటపడి.. పోలీసులను అశ్రయించారు. అయితే.. అసలు భార్యాభర్తలు చంపుకునే వరకు ఎందుకు వెళ్తున్నారు.10 ముఖ్యమైన అంశాలు..అక్రమ సంబంధాలు.. భార్యకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడటం, ఆ సంబంధానికి భర్త అడ్డుగా ఉండటంతో అతన్ని చంపడానికి ప్రేరేపించవచ్చు. ఇటీవల వరంగల్‌లో వైద్యుడిపై దాడి, అతను చనిపోవడం ఇందుకు ఉదాహరణ.గృహ హింస.. భర్త నుండి భార్య నిరంతరం శారీరక, మానసిక లేదా లైంగిక హింసను ఎదుర్కొంటుంటే.. విసిగిపోయి ప్రాణాపాయ స్థితిలో ఆమె భర్తను చంపే అవకాశం ఉం.ఆర్థిక సమస్యలు.. తీవ్రమైన ఆర్థికఇబ్బందులు, భర్త బాధ్యతారాహిత్యం లేదా ఇతర ఆర్థిక కారణాల వల్ల భార్య భర్తను చంపడానికి పాల్పడవచ్చు.వంశపారంపర్య వివాదాలు.. కుటుంబ ఆస్తులు లేదా ఇతర వంశపారంపర్య విషయాలలో తలెత్తే ఘర్షణలు హత్యకు దారితీయవచ్చు. ఇందుకు ఉదాహరణ.. కర్ణాటక మాజీ డీజీపీ ఉదంతం.మానసిక సమస్యలు.. భార్య తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడుతుంటే.. ఆమె ఏమి చేస్తుందో తెలియని స్థితిలో భర్తను చంపే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలు ఏపీలో కొన్ని జరిగాయి.ఆస్తి, డబ్బు.. భర్త ఆస్తిని లేదా డబ్బును పొందాలనే దురుద్దేశంతో భార్య అతన్ని చంపవచ్చు. గతేడాది హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని అతని భార్య వేరే సాయంతో కర్ణాటకలో హత్య చేసింది. డబ్బులు కోసం చంపినట్టు విచారణలో వెల్లడైంది.దూషణ, వేధింపులు.. భర్త నిరంతరం దూషించడం, అవమానించడం లేదా వేధించడం వంటి కారణాల వల్ల భార్య తీవ్రమైన ఆగ్రహానికి లోనై హత్య చేయవచ్చు.బలవంతపు వివాహం..

# ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణకు 1100 ప్రైవేట్ ఆస్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 22,హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాపిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఒల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నాయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటిలో రోడ్లు విస్తరించే



పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు.ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో? సిబ్బందికి పెను సవాలుగా మారింది. విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది.

స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబీఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ధి చెందుతుంది.

## రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది


### - కోమిరెడ్డి కరంచంద్

మెట్ పల్లి, ప్రకృతి విలయతాండవానికి, కురిసిన అకాల వర్షాలకు, గాలి వానలకు నష్టపోయిన మామిడి, మొక్కజొన్న, సజ్జ, నువ్వులు, వరి పంట రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు అధైర్యపడవద్దని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మెట్ పల్లి పట్టణంలో కోమిరెడ్డి నివాసం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కరంచంద్ మాట్లాడుతూ, రైతులకు జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నతాధికారులతో మాట్లాడి వ్యవసాయ క్షేత్రాలలో సర్వే చేయించి పంట నష్టం అంచనాలపై ఖచ్చితమైన నివేదిక రూపొందిస్తున్నారని, నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు పంట నష్ట పరిహారం అందించి, ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామ రాజయ్య, డాక్టర్ బెజ్జారాపు శ్రీనివాస్, పెంట ప్రణయ్ తేజ, సురేష్, పొన్నల ఎలేష్, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పుస్తకదినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

వరల్డ్ బుక్ డే లేదా వరల్డ్ బుక్ మరియు కాపీరైట్ డే, పఠనం, ప్రచురణ మరియు కాపీరైట్ ప్రోత్సహించడానికి యునెస్కో ద్వారా ప్రతి సంవత్సరం 23 ఏప్రిల్ న ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. యునైటెడ్ కింగ్డమ్ లో, బుక్స్ కి ఒక రోజు కావాలని మార్చి మొదటి గురువారం గుర్తించారు . వరల్డ్ బుక్ డే ఏప్రిల్ 1995, 23 న మొదటి సారి జరుపుకున్నారు. ఇలా ఈరోజు నే జరుపుకోవాలని ఎందుకు అనుకున్నారంటే దానికి చాలా కారణాలు వున్నాయి. సెవాంతెస్, షేక్స్పియర్, ఇన్కా గర్సి లాసో, వేగా అను రచయితలు 1616 ఇదే రోజున మరణించారు. అంతేకాదు జోసెఫ్ ప్లా, వ్లాదిమర్, మారిస్ డ్రువాం ఇలా ఇంకా చాలా మంది ప్రపంచ ప్రఖ్యాత




రచయితలు ఇదే రోజున మరణించడమో, జన్మించడమో జరగడం విశేషం. ఇదే రోజున సెయింట్ జార్జ్ జన్మది నాన్ని స్పెయిన్‌లో జరుపుకుంటారు. ఇప్పటికీ స్పెయిన్‌లో ప్రతి పుస్తక కొనుగోలు పై ఒక గులాబీని గిఫ్ట్‌గా ఇస్తారు. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ రోజును1995 లో యునెస్కో 'ప్రపంచ పుస్తక దినం' గా ప్రకటించిండమేకాదు, ప్రపంచ పుస్తక మరియు కాపీ హక్కుల దినంగా జరపాలని, రచయితలను, ప్రచురణకర్తలను, పాఠకులను, ఉపాధ్యాయులను ఈ రోజున గౌరవించాలని సూచించింది. అంతర్జాలం, మీడియా కొంత వరకూ పుస్తకం మనుగడను అడ్డుకుంటున్నాయి అనటంలో ఎటువంటి సందేహము లేదు కదా . పుట్టినరోజులకు బహుమతులుగా మంచి పుస్తకాలను ఇస్తే చాలా బాగుంటుంది. అప్పుడు పిల్లలందరు చదవటానికి బాగుంటుంది. పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పొందటమే కాకుండా, మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుంది, మనిషిని మనిషిలా వుంచుతుంది, కోపం వచ్చినప్పుడు పుస్తకం చదివితే మనకు తెలియకుండానే కోపం పోతుంది ఇది నిజం. పుస్తకం మంచి స్నేహితుడివంటిది. ఇంకా చాలా ఉపయోగాలు వున్నాయి. అందుకే పుస్తక పఠనం చేయండి. ఇంకెందుకు ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఈరోజు నుండే పుస్తక పఠనం మొదలుపెట్టండి. ప్రపంచ పుస్తకదినోత్సవ శుభాకాంక్షలు.

# మంచినీటి ఎద్దడి తట్టుకొనేందుకు తీవ్ర కసరత్తు

హైదరాబాద్, ఏప్రిల్ 22, హైదరాబాద్ నగరంలో వేసవి కష్టాలు మొదలవుతున్నాయి. మోటార్లతో నల్లా నీటిని తీసుకుంటే జరిమానాలు విధిస్తామని ఇప్పటికే హైదరాబాద్ వాటర్ బోర్డు ప్రకటించింది.కొన్నిచోట్ల భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. అలాంటి సమయంలో స్థోమత ఉన్న వాళు వాటర్ ట్యాంకర్లు తెప్పించుకుంటున్నారు.నగరంలో ఇంటింటికీ నీరివ్వడంతో పాటూ, ట్యాంకర్లు కూడా పంపుతోంది హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు. అంతా ఓకే కానీ, వారికి ఆ నీరు ఎక్కడ నుంచి వస్తుంది?భూగర్భంలో నుంచి అయితే భూ యజమానులు ఇప్పటికే తోడి వాడుకుంటున్నారు, అమ్ముకుంటున్నారు. మరి ఇన్ని లక్షల, కోట్ల లీటర్ల నీటిని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ఎక్కడి నుంచి తెస్తోంది?హైదరాబాద్ నగరానికి ప్రధానంగా నీరు అందించేది కృష్ణా నదే. హైదరాబాద్ నగరం కృష్ణా బేసిన్‌లోనే ఉంది. ప్రస్తుతం ఈ నగరానికి వచ్చే నీటిలో సగం వరకూ ఆ నది నుంచే వస్తున్నాయి. ఆ తరువాత స్థానంలో గోదావరి ఉంటుంది.ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి నీరు ఎలా వస్తుందో ఈ పట్టిక చూస్తే అర్థమవుతుంది.ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో నీటి కోసం ఎక్కువగా జంట జలాశయాలపైనా, తరువాత మంజీరపైనా ఆధారపడే వారు. క్రమంగా ఒక్కో నీటి వనరూ పెరుగుతూ వచ్చింది.స్వాతంత్ర్యానికి ముందే నిజాం కాలంలో నిర్మించిన జంట జలాశయాల నుంచి రోజుకు 40 మిలియన్ గాలన్లు తీసుకోగల సామర్థ్యం ప్రస్తుతం ఉంది. అయితే ప్రస్తుతానికి ఆ నీటిని వాడటం లేదు.తరువాత నిర్మించిన సింగనూరు నుంచి మాత్రం పూర్తి సామర్థ్యంలో నీరు వస్తోంది. అక్కడి నుంచి 75 మిలియన్ గాలన్లు, మంజీర నుంచి 45కి గానూ 30 మిలియన్ గాలన్ల నీరు తీసుకుంటున్నారు వాటర్ బోర్డు అధికారులు.ఇక అక్కంపల్లి నుంచి కృష్ణా నీరు, ఎల్లంపల్లి నుంచి గోదావరి నీరు వస్తూనే ఉంది. వీటిలో జంట జలాశయాల నీరు పూర్తిగా గ్రావిటీతో పారతాయి. సింగనూరు, మంజీర నీటికి కొంచెం గ్రావిటీ, కొంచెం పంపింగ్ అవసరం పడుతుంది. ఇక కృష్ణా, గోదావరి నీరు పూర్తిగా పంపింగ్ మీదనే ఆధారపడి ఉంటాయి.ఆయా మార్గాల్లో నీటిని హైదరాబాద్ శివార్లలోని వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తీసుకువస్తారు. అక్కడ శుద్ధి చేసిన నీటిని నాలాలు (కుళాయిలు), ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తోంది వాటర్ బోర్డు.ఈ పద్ధతిలో హైదరాబాద్



నగరానికి రోజుకు దాదాపు 1,800 మిలియన్ లీటర్లు లేదా 63.57 మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు సరఫరా చేస్తున్నారు. దాదాపు 13 లక్షల కనెక్షన్లకు ఈ నీరు అందిస్తోంది.2025 మార్చి నాటికే కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల నీటి మట్టాలు తగ్గుముఖం పట్టాయి. కానీ పూర్తిగా అడుగంట లేదు.ఆయా జలాశయాల పూర్తి సామర్థ్యం వరకూ నీరు తీసుకోవచ్చు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుంచి అత్యవసరంగా తోడటానికి కూడా సిద్ధంగా ఏర్పాట్లు చేసుకుంటోంది వాటర్ బోర్డు.సాగర్‌లో 510 అడుగుల దగ్గర కూడా నీరు తీసుకునే ఏర్పాటు ఉంది.ప్రస్తుతానికి హైదరాబాద్ నగరానికి భయంకరమైన తాగునీటి ఎద్దడి వచ్చే అవకాశమైతే కనిపించడం లేదు కానీ, భవిష్యత్తు అవసరాల కోసం గోదావరి నీటిని మరింత తెప్పించేలా ప్రణాళిక వేశాయి ప్రభుత్వాలు.అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైఖరి కంటే కాస్త భిన్నంగా ఉంది కాంగ్రెస్ వైఖరి. గోదావరి నుంచి రెండో విడత నీరు తెచ్చేలా జీడీడబ్ల్యుఎస్ ఫేజ్ 2 ప్రారంభించడానికి 2024 ఆగస్టులో పాలనా అనుమతులు ఇచ్చింది ప్రభుత్వం. ముఖ్యంగా కాళేశ్వరంలో భాగమైన మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీరు తీసుకునేలా ప్రణాళిక వేస్తున్నారు.ముందుగా మల్లన్న సాగర్‌కు వచ్చిన గోదావరి నీటిని, అక్కడి నుంచి ఘనపురం పంప్ హౌస్‌కి తెస్తారు. అక్కడ నుంచి జంట జలాశయాల్లోకి నీరు తేవాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన. ఇదే నీటిని తరలించడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తలపెట్టిన కేశవరాన్ని రద్దు చేసి, ఆ స్థానంలో ఈ ప్రతిపాదన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అది పూర్తయితే, మరో 25 ఏళ్ల హైదరాబాద్ నగర తాగునీటికి ఢోకా ఉండదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.మరోవైపు పాతబడిన మంజీర పైపులైన్ కూడా పునరుద్ధరించే యోచనలో ఉంది రాష్ట్ర ప్రభుత్వం.నగరానికి మరీ బెంగళూరు తరహా నీటి కష్టాలు వచ్చే అవకాశం లేకపోయినా, నీటి వృథా చాలా ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు వాటర్ బోర్డు అధికారులు.మరోవైపు హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలు పెద్ద ఎత్తున పడిపోవడం వల్ల వాటర్ బోర్డుపై డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా భారీ నిర్మాణాలు అధికంగా నీరు వాడటం కూడా ఈ తగ్గుదలకు ఒక కారణంగా కనిపిస్తోంది.

# సిటీలో ఈ సిగిరెట్స్ దందా...

## 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్

హైదరాబాద్, ఏప్రిల్ 22, హైదరాబాద్ నగరంలో మరో కొత్త దందా ఊపందుకుంది. ఓవైపు హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేందుకు.. మాదకద్రవ్యాల సరఫరాపై ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ.. కేటుగాళ్లు మాత్రం కొత్త కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. తాజాగా.. నగరంలో పెద్ద ఎత్తున నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సాదిక్ అలాని, అనిల్ అలాని అనే ఇద్దరు సోదరులు 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ దందాను గుట్టుగా సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా ఏకంగా 500 మందికి పైగా సభ్యులను ఈ గ్రూప్‌లో చేర్చి.. గుట్టుచప్పుడు కాకుండా తమ దందాను కొనసాగిస్తున్నట్టు బయటపడింది.గత కొన్ని రోజులుగా.. ఈ ముఠా కార్యకలాపాలపై నిఘా ఉంచిన పోలీసులు.. కొత్త స్టాక్ తెప్పించినప్పుడల్లా వాట్సాప్ గ్రూప్‌లో ప్రకటనలు పెట్టేవారని గుర్తించారు. కొనుగోలుదారులు నేరుగా వారికి కాకుండా.. వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు యూపీఐ, వాలెట్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు పంపేవారు. ఈ వ్యవహారంలో న్యూఢిల్లీకి చెందిన అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు ప్రధాన సరఫరాదారులుగా వ్యవహరిస్తున్నారని తేలింది. పెద్ద మొత్తంలో నగదు లావాదేవీల కోసం హవాలా మార్గాలను కూడా ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డెలివరీ కోసం ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ.. ర్యాపిడో, ఉబర్ వంటి రైడ్ షేరింగ్ సర్వీసులతో పాటు డీటీడీసీ కొరియర్ ద్వారా ఈ-సిగరెట్లను సరఫరా చేస్తున్నట్టు తేలింది.ఈ ముఠాకు ఖాతాదారులుగా ఉన్న 13 మంది విద్యార్థులను పోలీసులు గుర్తించగా.. ట్రాన్సాక్షన్ల ఆధారంగా 400 మందికి పైగా వినియోగదారులను గుర్తించే పనిలో పడ్డారు. పోలీసులు దాడి చేసి 7 కాటన్ బాక్సుల్లో ఉన్న 1217 పీస్ల ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా.. నిందితుల వద్ద నుంచి భారీగా విదేశీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 18,440,225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు ఉన్నట్టు తెలిపారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో (టీజీ న్యాబ్)కు ప్రత్యేక అధికారాలు ఇవ్వటంతో పాటు.. అవసరమైన సిబ్బంది, అత్యాధునిక వాహనాలను సమకూర్చింది. దీని ఫలితంగా టీజీ న్యాబ్ అధికారులు నగరంలోకి వివిధ మార్గాల ద్వారా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్న సమాచారాన్ని ముందే పసిగట్టి, నిందితులను పట్టుకుంటున్నారు.ఈ-సిగరెట్ అనేది సాధారణ సిగరెట్ లేదా పెన్ను ఆకారంలో ఉండే ఒక ఎలక్ట్రానిక్ పరికరం. ఇందులో పొగాకు ఉండదు. అయితే, వివిధ రకాల ఫ్లేవర్లతో కూడిన నికోటిన్ ద్రావకాన్ని ఉపయోగిస్తారు. వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న ప్రకారం.. ఈ ద్రావకంలో వినియోగించే రసాయనాలు ఆరోగ్యానికి అత్యంత హానికరం. ఈ-సిగరెట్ తాగే సమయంలో, నికోటిన్ ద్రావకం వేడి చేయబడి పొగ రూపంలో ఊపిరితిత్తుల్లోకి చేరుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ప్రకటించిన ప్రకారం.. ఈ-సిగరెట్ల వినియోగం వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు రావడంతో పాటు డీఎన్ఏ దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, మెదడు పనితీరు మందగించడం, కండరాల సంబంధిత సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ఈ-సిగరెట్ల వ్యాప్తిని అరికట్టడానికి పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నారు.



# యదేచ్ఛగా గంజాయి...

వరంగల్, ఏప్రిల్ 22,అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్న వ్యాపారులు రోగాల పాలవుతున్న యువత గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం కానీ బహిరంగ మార్కెట్లో మాత్రం విచ్చలవిడిగా దొరుకుతున్నాయి.పట్టణాలనుంచి మొదలుకొని మారుమూల గ్రామా లలోని ఏ కిరాణా షాప్ దగ్గరికి వెళ్లిన గుట్కాలు అందుబాటులో ఉంటున్నాయి. నిషేధిత గుట్కా లపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో గుట్కా విక్రయదారులు మూడు పువ్వులు అరు గుట్కాలుగా దందాను యదేచ్ఛగా నడుపుతున్నారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు దందా వనపర్తి, గద్వాల జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలతో పాటు ప్రభుత్వం గుట్కా, పాన్ మసాలా, తంబాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గుట్కా, తంబాకు, పాన్ మసాలా ఉత్పత్తులను పక్క రాష్ట్రాలైన కర్ణాటక ఆంధ్రప్రదేశ్ నుండి గద్వాల



తో పాటు వనపర్తి జిల్లాలో రవాణా జోరుగా సాగుతుంది. హైదరాబా ద్ నుండి కొంత మంది వ్యాపారులు రాత్రి వేళలో జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. పట్టణాలతో మొదలుకొని గ్రామాల వరకు ఈ దందా కొనసాగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం వెనుక పలు విమర్శలకు దారితీస్తున్నాయిగుట్కా పాన్ మసాలా తంబాకు వివిధ రకాల ఉత్పత్తులను తీసుకున్న వారు అనారోగ్యానికి గురవుతున్నారని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వం నిషేధించింది. సంబంధిత అధికారులు ఈ గుట్కా దందాపై దృష్టి సారించకపోవడంతో కొన్ని కిరాణా షాపుల్లో పాన్ షాపుల్లో గ్రామాల్లోని దుకాణాలలో గుట్కాలు యదేచ్ఛగా దొరుకుతున్నాయి.వీటికి అలవాటు పడిన వారు అనారోగ్యానికి గురవుతున్నా రు. వనపర్తి, గద్వాల జిల్లా కేంద్రాలలో బీ హార్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భవన నిర్మాణాలు ఇతర కార్మికులుగా పనిచేస్తున్నారు. వారిలో దాదాపు ఎక్కువ మటుకు గుట్కా ప్యాకెట్లు తీసుకొని అనారోగ్యానికి గురి అవుతున్నారు. జిల్లా లోని కొంతమంది బడా వ్యాపారులు పక్క రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకెట్ల ను భారీగా దిగుమతి చేసుకొని కిరాణా షాపులకు పాన్ షాప్ లకు సరఫరా చేస్తున్నారు. గుట్కాలు, పాన్ మసాలా తంబాకు ఉత్పత్తులకు రకరకాల పేర్లను పెట్టి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఈ గుట్కా ప్యాకెట్లు అమ్మకాలపై నిషేధం ఉండడంతో మార్కెట్లో భారీగా డిమాండ్ ఉండడంతో ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు ఎమ్మార్పీకి కాకుండా అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిషేధించిన గుప్తవిక్యాలు జిల్లాలో జోరుగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించ డం లేదని విమర్శిస్తున్నారు. కొన్ని షాపుల్లో బహి రంగంగా అమ్ముతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జరుగుతు న్న గుట్కా దందాను పూర్తిగా నిర్మూలించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.


# నిద్రపోతున్న నిఘా

## సెక్రటేరియెట్ లో నకిలీ ఉద్యోగులు

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగుల చొరబాటు కలకల సృష్టిస్తోంది. తాజా వెలుగులోకి వచ్చిన నకిలీ ఉద్యోగుల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. గతంలోనూ సచివాలయంలో భద్రతా లోపాలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఈ తాజా ఘటన అధికారులను మరింత ఆందోళన కలిగిస్తోంది. దీంతో.. సచివాలయం యొక్క సమగ్ర భద్రతా వ్యవస్థపై ప్రభుత్వం లోతుగా దృష్టి సారించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నిఘా ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) అత్యంత నిశితంగా పరిశీలించింది.గతంలో గుర్తు తెలియని వ్యక్తులు సచివాలయంలోకి చొరబడటం, కీలకమైన సమాచారం లీక్ కావడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తరచూ రాకపోకలు సాగించే కీలకమైన మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం జీఏడీ అధికారుల ఆగ్రహానికి కారణమైంది. భద్రతా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీఎఫ్) యొక్క నిర్లక్ష్యంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం సచివాలయంలో 246 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. భద్రతా లోపాలను పూడ్చేందుకు మరో 30 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలతో పాటు, అత్యంత కీలకమైన ఆరో అంతస్తులో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ఇకపై, సాధారణ ప్రజలు లోపలికి అనుమతించబడే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు, అంతర్గత ప్రవేశ ద్వారాల వద్ద కూడా మరింత కఠినమైన, సమగ్రమైన తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఎస్పీఎఫ్ రెండు-అంచెల భద్రతా వలయాన్ని పర్యవేక్షిస్తున్నప్పటికీ.. నకిలీ ఉద్యోగుల చొరబాటు, గతంలో జరిగిన భద్రతా ఉల్లంఘనల నేపథ్యంలో ఈ భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ మేరకు త్వరలోనే ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి యొక్క భద్రతా విషయంలో ఎలాంటి చిన్నపాటి అలసత్వాన్ని కూడా సహించేది లేదని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. ఈ పరిణామాలు సచివాలయంలో సమూలమైన భద్రతా పునర్వ్యవస్థీకరణకు దారితీసే అవకాశం ఉంది. గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందిఫిబ్రవరిలోనూ ఒక వ్యక్తి తహసీల్దార్ నకిలీ ఐడీ కార్డుతో సెక్రటేరియట్‌లోకి ప్రవేశించి పట్టుబడ్డాడు. అంతకు కొద్ది రోజుల ముందే మరొక వ్యక్తి రెవెన్యూ శాఖ ఉద్యోగిగా నకిలీ ఐడీతో లోపలికి వెళ్లాడు. మరోవైపు...సెక్రటేరియట్ పైభాగంలో డ్రోన్ ఎగురవేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. తాజాగా.. ఒక వ్యక్తి తన వ్యక్తిగత వాహనంపై ప్రభుత్వ వాహన స్టిక్కర్‌ను ఉపయోగించి సెక్రటేరియట్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తూ పట్టుబడ్డాడు. అతనికి సచివాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి సహాయం చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# కొంప ముంచిన ఆకాల వర్షాలు

హైదరాబాద్, ఏప్రిల్ 22, (న్యూస్ పల్స్)ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు.వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్



భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనాలు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి.కర్నూలు జిల్లాలో పిడుగుపాట్లూ కలకలం రేపాయి. ముగ్గురు మృతి చెందారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ ప్రమాదాల్లో స్థానికంగా విషాదం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇద్దరు.., ఆలూరు నియోజకవర్గంలో మరొకరు మృతి చెందారు.

# దుబాయిలో హత్యకు గురైన కుటుంబాలను ఆదుకోవాలి

మెట్ పల్లి,దుబాయిలో ఇటీవల హత్యకు గురైన తెలంగాణ ప్రాంతానికి చెందిన ముగ్గురి కుటుంబాలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, అంతేగాక వారి మృతదేహాలను త్వరితగతిన ఇండియాకు తెప్పించాలని సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొక్కెనపల్లి నాగరాజ్ కోరాడు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా సోన్ గ్రామం, ఆర్మూర్ మరియు ధర్మపురి దగ్గర దమ్మన్నపేట గ్రామాలకి చెందిన వీరు ఉన్న ఊరిని, కన్న వారిని, భార్య పిల్లలను సైతం దూరం పెట్టుకుని జీవనోపాధి కోసం దుబాయికి వెళితే, అక్కడ ఓ బేకరీలో, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తెలంగాణ ప్రాంత వాసులైన ముగ్గురు వ్యక్తులను అతి కిరాతకంగా చంపడం ఘోరాతి ఘోరమన్నారు. తెలంగాణ ప్రాంత వాసులను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాల పైన ఉందన్నారు. ఈ సమావేశంలో నాంపల్లి గట్టయ్య, దొంతుల చిన్నయ్యలు పాల్గొన్నారు.

# ఎన్విరాన్ మెంటల్ సిటీగా అమరావతి

విజయవాడ, ఏప్రిల్ 22, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ముందు అద్భుత అవకాశం ఊరిస్తోంది. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అమరావతిని నిర్మించే పనిలో ఉంది. అందులో భాగంగానే అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, అమరావతి ఎయిర్‌పోర్టు, అమరావతి రైల్వే లైన్.. ఇలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతోంది. అలాగే ప్రపంచంలోనే పూర్తిగా పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని నిలిపేలా ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చేస్తున్న అధికారులు.. అమరావతి రాజధాని అవసరాల కోసం సౌర, పవన, జలవిద్యుత్ వనరుల నుంచి 2,700 మెగావాట్ల క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న సంగతి తెలిసిందే. మే 2వ తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంఛింగ్ కార్యక్రమం జరగనుంది. మొత్తం 65 వేలకోట్ల అంచనా వ్యయంతో అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో కృష్ణా నదీతీరంలో అమరావతి కొలువు దీరనుంది. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య పర్యావరణహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దనున్నారు. పూర్తిగా గ్రీన్ ఎనర్జీ వినియోగం ద్వారా అమరావతిని ప్రపంచానికి ఓ రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం 2,700 మెగావాట్ల విద్యుత్‌ను సౌర, పవన, జలవిద్యుత్ ద్వారా ఉత్పత్తి చేయనున్నారు.పునరుత్పాదక శక్తి వనరుల వినియోగం ద్వారా శిలాజ ఇంధనాల అవసరాన్ని తొలగించాలని.. పర్యావరణహిత నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని అధికారుల ఆలోచన. మరోవైపు 2050 నాటికి అమరావతికి 2.7 గిగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని అధికారుల అంచనా. ఇందులో కనీసం 30 శాతాన్ని సోలార్, విండ్ పవర్ ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకోసం రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను తప్పనిసరి చేయాలనే ఆలోచన ఉంది. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులలో కనీసం మూడో వంతు వాటికి ఈ రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.అలాగే అమరావతి ప్రజా రవాణా వ్యవస్థలో కూడా రెన్యువబుల్ ఎనర్జీ వినియోగించాలని ఆలోచిస్తున్నారు. మెట్రో, ఎలక్ట్రిక్



బస్సులను రెన్యువబుల్ ఎనర్జీతోనే నడిపించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్కులు, బస్ స్టాపులు, నడకదారుల్లో సోలార్ ప్యానెళు ఏర్పాటు చేయడం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆలోచిస్తున్నారు. మొత్తంగా పూర్తి స్థాయిలో పునరుత్పాదక శక్తితో నడిచే మొదటి నగరంగా అమరావతిని తీర్చి దిద్దాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. ఇప్పటికే పలు జాతీయ రహదారుల విస్తరణ పనులు జోరందుకున్నాయి. అలాగే కొత్త రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్లకు కూడా కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇక ఏళ్ల తరబడి స్తబ్దుగా ఉన్న రైల్వే ప్రాజెక్టు పనుల్లో కూడా కదలిక వచ్చింది. ఈ క్రమంలోనే కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో కదలిక వచ్చింది. కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ఆ ప్రాంతవాసుల 60 ఏళ్ల కల. ఇటీవల రాష్ట్ర ఎంపీలు కూడా కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ పనుల గురించి అప్ డేట్ ఇచ్చారు.కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి అయ్యే ఖర్చును పూర్తి కేంద్రమే భరించేలా ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లటంతోనే కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్‌మెంట్ పనులలో జాప్యం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించి రైల్వేలైన్ నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి 2001లో కేంద్రం ఆమోదించింది. రూ.1,045.20 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు 2001 డిసెంబర్‌లో ఆమోదం తెలిపింది. 2009 నాటికల్లా ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు కదలడం లేదుమరోవైపు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాల్సి ఉందని 2024 ఆగస్టులో రైల్వేశాఖ తెలిపింది. 57.21 కిలోమీటర్ల ఈ లైన్ నిర్మాణానికి 416.79 హెక్టార్ల భూమి అవసరమని.. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉందని పేర్కొంది. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్.. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై మూడు ప్రధాన వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. అయితే అలైన్‌మెంట్ ఖరారు. భూ కేటాయింపుల కారణంగా కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అయితే కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్టు పనుల్లో వేగం పెరుగుతుందేమో చూడాలి.

# ఏపీ రాజ్యసభ నుంచి అన్నామలై..?

విజయవాడ, ఏప్రిల్ 22, ఆంధ్రప్రదేశ్ లో విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఏపీ రాజ్యసభ సీటు ఎన్నిక ప్రక్రియ ప్రారంభమయింది. ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు నెలాఖరు వరకు గడువు ఉంది. ఈ సీటు కూటమి గెల్చుకోవడం ఖాయం. ఎందుకంటే వైసీపీకి పోటీ చేసే బలం కూడా లేదు. అయితే ఈ సీటును కూటమిలో ఓ పార్టీ తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డి బీజేపీ ప్రోద్బలంతోనే రాజీనామా చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఆ సీటును వారికే కేటాయిస్తారని అంటున్నారు. టీడీపీ, జనసేనల్లో ఈ సీటుపై చర్చ లేదు. బీజేపీలోనే అభ్యర్థి ఎవరు అన్న చర్చ జరుగుతోంది. ఇంతకు ముందు కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించినా ఇప్పుడు అన్నామలై పేరు ముందుకు వచ్చింది. తమిళనాడులో రాజ్యసభ సీటు గెలుచుకునేంత బలం బీజేపీకి లేదు. అన్నాడీఎంకేతో పొత్తు కోసం అన్నామలైను ఉన్న పళంగా తమిళనాడు బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి అన్యాయం జరగదన్న సంకేతం పంపాలంటే.. ఇప్పుడు ఆయనకు పదవి ఇవ్వాలి. అందుకే అన్నామలై పేరును ప్రచారంలోకి తెచ్చారని భావిస్తున్నారు. ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్తున్న వారిలో ఇతర రాష్ట్రాల వారే ఎక్కువగా ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య ఏపీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. గతంలో తమ పార్టీలో ఎవరూ లేనట్లుగా ఆర్ కృష్ణయ్యకు వైసీపీ రాజ్యసభ సీటు ఇచ్చింది. ఆయన తర్వాత వైసీపీకి రాజీనామా చేసి..బీజేపీలో చేరి మళ్లీ బీజేపీ నుంచి ఎన్నికయ్యారు. గుజరాత్ కు చెందిన పరిమళ్ నత్వానీ కూడా ఏపీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. తెలంగాణకు చెందిన ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డికి కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చింది. ఇప్పుడు ఇతర రాష్ట్రం నుంచి కూటమి ప్రభుత్వం మరో నేతను రాజ్యసభకు పంపితే .. ఏపీకి సంబంధం లేని నాలుగో ఎంపీ.. ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్లినట్లవుతుంది. ఏపీకి రాజ్యసభలో మొత్తం పదకొండు మంది సభ్యులు ఉన్నారు. వీరిలో నలుగురు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అవుతారు. ఇలాంటి పరిస్థితి ఇతర రాష్ట్రాల్లో అయితే సెంటిమెంట్ గా భావిస్తారు. తమ రాష్ట్ర ప్రజలు ఓట్లు వేసి..ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే ఇతర రాష్ట్రాల వారిని ఇక్కడి నుంచి రాజ్యసభకు పంపించడం ఏమిటన్న ప్రశ్న ఇతర రాష్ట్రాల వాళ్లు వేస్తారు. దాన్నో సెంటిమెంట్ గా భావిస్తారు. ఇలాంటి విమర్శలే ఇప్పుడు ఏపీ ప్రజల నుంచి ఇతర రాష్ట్రాల వారిని రాజ్యసభకు పంపితే వచ్చే అవకాశం ఉంది.

# సీమనేతలను కట్టడి చేయడం ఎలా

అనంతపురం, ఏప్రిల్ 22, రాయలసీమ నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంట్రోల్ చేయాల్సి ఉంది. రాయలసీమలో గత ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. వైసీపీ అధినేత జగన్ కు పట్టున్న ప్రాంతమైన రాయలసీమలోనే ఆయనను దెబ్బకొట్టగలిగామన్న సంతృప్తి కూటమి పార్టీల అగ్రనేతల్లో ఎక్కువ సమయం మిగిలేట్లు కనిపించడం లేదు. రాయలసీమలో వచ్చే ఎన్నికల్లోనూ మంచి మెజారిటీ సాధించాలన్నా, జగన్ ను కట్టడి చేయాలన్నా చంద్రబాబు నాయుడు అక్కడి నేతలను కొందరిని కంట్రోలో చేయాల్సి ఉంటుంది. లేకపోతే పెద్దయెత్తున పార్టీ డ్యామేజీ అయ్యే అవకాశాలున్నాయి. రాయలసీమలో నేతలు తమ అడ్డాగా భావించి గిరిగీసుకుని మరీ తమ ప్రపంచంలోకి ఎవరూ రాకూడదని ఆంక్షలు విధిస్తున్నారు... నిన్నగాక మొన్న బీజేపీకి చెందిన జమ్మలమడుగుకు చెందిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరులు అల్ట్రాటెక్ కంపెనీ నుంచి లారీలను వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ కంపెనీలో ఏ కాంట్రాక్టు పనైనా తమకే అప్పగించాలన్న షరతును ఆది పెట్టారు. లారీలను అడ్డుకోవడంతో కంపెనీ ప్రొడక్షన్ పై ప్రభావం పడింది. దీంతో జిల్లా కలెక్టర్ సీరియస్ అయి ఆదినారాయణరెడ్డి అనుచరులు పదకొండు మంది పై కేసులు నమోదు చేయించారు. గతంలోనూ ఫ్లై యాష్ వివాదంలో ఆదినారాయణరెడ్డి, తాడిపత్రిమున్సిపల్ ఛైర్మన్ జేసీప్రభాకర్ రెడ్డిల మధ్య వివాదం ముదిరింది. ఇద్దరూ తమకే కావాలంటూ పట్టుబట్టడం చంద్రబాబుకు తలనొప్పిగా మారింది. ఈ వివాదం కూడా పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ఉంది.ఆరు లక్షల ఓటు బ్యాంకుకు? తిప్పనివ్వనంటూ... తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డి మరొక అడుగు ముందుకు వేసి ప్రయివేటు బస్సుల యజమానులకు వార్నింగ్ ఇచ్చారు.. హైదరాబాద్ లో జరిగిన ప్రయివేటు బస్సు ఓనర్ల సమావేశానికి తనను పిలవకపోవడంపై జేసీ ప్రభాకర్ రెడ్డి గుర్రుగా ఉన్నారు. తనను ఆహ్వానించకుండా బస్సు ఓనర్లు సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. తాను కూడా ప్రయివేటు బస్సు ఓనరేనని గుర్తులేదా? అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి నిలదీశారు. ప్రభుత్వానికి బస్సులు లీజు కు ఇస్తే అనంతపురంలో ఎలా నడుపుతారో చూస్తానంటూ బహిరంగంగా వార్నింగ్ ఇచ్చారు. తమ ఇలాకాలో లీజుకు ఇచ్చిన ప్రయివేటు బస్సులు తిరగడానికి లేదంటూ ఆంక్షలు విధించారు. తాను ఎప్పటి నుంచో ప్రయివేటు బస్సులను నడుపుతున్నానని, సమావేశానికి తనను పిలవకపోయినా పరవాలేదు కానీ, ఎవరెవరో తమకు ఇష్టం వచ్చినట్లు బస్సులు తిప్పుదామంటే ఊరుకునేది లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బస్సులు లీజుకు ఇస్తే తిరగనిస్తామని అనుకోవడం మంచి పద్ధతి కాదనంటూ జేసీ ఒక రకంగా ప్రయివేటు బస్సుల యాజమాన్యానికి హుకుం జారీ చేశారు. ఇలా తమ ఇలాకాలోకి వేరెవరిని రానివ్వకుండా తామే వ్యాపారాలు చేసుకుంటామంటూ నేతలు హెచ్చరిస్తుండటంతో పార్టీలకు తలనొప్పిగా మారింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ఈ ఇద్దరిని కంట్రోల్ చేయాలని కోరుతున్నారు.

# అమ్మకానికి విశాఖ

విశాఖపట్టణం, ఏప్రిల్ 22, విశాఖ భూములంటే బంగారం. గోల్డ్ కంటే ఎంతో విలువైనవి. ఎందుకంటే విశాఖ అంటే నగరం కాదు.. అన్ని రాష్ట్రాల సంస్కృతలకు నిలయమైన సిటీ. ఇప్పుడే కాదు విశాఖలో 1990వ దశకం అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ విశాఖలో కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కువగా ఉండేది. అక్కడ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలతో పాటు నేవీ, సముద్ర తీర ప్రాంతం ఉండటంతో పర్యాటకుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో ఉత్తరాంధ్రలో ఉన్న విశాఖపై ఏపీ వాసుల కన్ను పడింది అనేక మంది అక్కడకు వెళ్లి సెటలయి కోట్ల రూపాయలను ఆర్జించారు. మత్స్యకారులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులు కావడంతో వారిని సులువుగా తమ బుట్టలో వేసుకోవడం సాధ్యమయిందని ఎవరైనా ఒప్పుకుంటారు. కోస్తాంధ్ర, రాయలసీమ నుంచి వెళ్లిన తర్వాతే విశాఖలో ఒకరకమైన వాతావరణం నెలకొందన్న వాదనలో నిజం లేకపోలేదు.. అయితే ఇప్పుడు ఈ సోది అంతా ఎందుకంటే.. కొన్ని దశాబ్దాలుగా విశాఖ నగరం విస్తరించింది. ఇప్పటికే విశాఖ, విజయనగరం దాదాపు కలిసిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ కాబినెట్ కారు చౌకగా ఒక ఊరు పేరు తెలియని సంస్థకు 59 రూపాయలకే అరవై ఎకరాల వరకూ కట్టబెట్టడం చర్చనీయాంశమైంది. ది వైర్ పరిశోధాత్మక కథనంలోనూ అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. సాఫ్ట్ వేర్ కంపెనీ అని చెప్పుకునే ఉర్సు కంపెనీ 2025లోనే రిజిస్టర్ అయిందని తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. దీనిపై విశాఖలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతుంది. సాఫ్ట్ వేర్ కంపెనీలను స్థాపించుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వవచ్చు. అంతే తప్ప ఏకంగా భూములను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుంది. నిజానికి ప్రభుత్వమే హైటెక్ సిటీ లేదా మైండ్ స్పేస్ వంటి నిర్మాణాలు చేపట్టి నామమాత్రపు అద్దెకు లీజుకు ఇచ్చి ప్రోత్సహించవచ్చు. అంతే తప్పించి ఇలా భూములను విక్రయించుకుంటూ పోతే ఎలా అన్న ప్రశ్నకు మాత్రం ఎవరు సమాధానం చెప్పలేని పరిస్థితి. అసలు ఉర్సా అనే కంపెనీ పుట్టుకను వింటనే ఆశ్చర్యమేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిజిస్టర్ అయిన కంపెనీ ఎన్ని వేల కోట్ల పెట్టుబడులు పెడుతుంది? అదేమైనా కార్పొరేట్ కంపెనీయా అంటే అదీ కాకపోయె. ఉర్సా అనే పేరు కూడా వినని కంపెనీకి కాపులుప్పలపాడులో 56 ఎకరాలు, టీసీఎస్ కు ఇచ్చిన చోట3.6 ఎకరాలు కేటాయించింది. ఉర్సా క్లస్టర్ కంపెనీకి అప్పనంగా భూముల కేటాయించడంపై ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ఇద్దరు డైరెక్టర్లతో ప్రారంభమైన ఈ కంపెనీ కేవలం పది లక్షల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైందని ది వైర్ ఇన్విస్టిగేషన్ లో వెల్లడయింది. అంతేకాదు ఇందులో ఇద్దరు డైరెక్టర్లు సతీష్ అబ్బూరి, కౌశిక్ పెందుర్తి అమెరికాలో ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తూ వారు ఇక్కడ ఐటీ పరిశ్రమను నెలకొల్పేందుకు ముందుకు వచ్చారని ది వైర్ కథనం వెల్లడించింది.. కంపెనీ పేరుతో ఇప్పటి వరకూ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ లో ఒక్క కార్యాలయం కూడా లేదని తెలిసింది. కేవలం ఏదో ఒక ఇంటి అడ్రస్ ఇచ్చి భూములను కారు చౌకగా కొట్టేశారంటున్నారు. కనీసం కంపెనీకి ఫోన్ నెంబరు కూడా లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. కనీం ఇంటి అడ్రస్ కూడా లేకపోవడం సందేహాలకు కారణంగా మారింది. రెసిడెన్షియల్ ఫ్లాట్ అడ్రస్ పెట్టి స్థలాలను విశాఖలో తీసుకునేందుకు ప్లాన్ చేశారని ది వైర్ కథనం ప్రచురించింది. ఈ కంపెనీ వయసు కేవలం రెండు నెలలు మాత్రమే. ఏపీ, తెలంగాణలలో ఇప్పటి వరకూ ఎలాంటి ఐటీ కార్యకలాపాలు నిర్వహించిన దాఖలాలు లేవని తేలింది. అయితే ఇదేకంపెనీ తెలంగాణ ప్రభుత్వంతోనూ ఐదు వేల కోట్ల రూపాయలతో ఒప్పందం చేసుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఉర్సా కంపెనీకి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన భూమి విలువ వెయ్యికోట్లకుపైగానే ఉంటుందనిచెబుతున్నారు.ఇదే సమయంలో 2,500 మందికి మాత్రమే ఉపాధిఅవకాశాలు ఇవ్వనుందని కూడా ప్రభుత్వం చెబుతుంది.

# రూ. 1.20 కోట్ల ఉపాధి కూలీలకు ప్రమాదబీమా..

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం

## ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు.

## కూలీల వివరాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకులో నమోదు చేయించాలి.

విజయవాడ,రాష్ట్రం లోని ఉపాధి కూలీలందరికీ ప్రమాదబీమా చేయించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. ఇటీవల మొగల్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు చనిపోయినప్పుడు వారికి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందని పరిస్థితి ఏర్పడింది. అలాంటి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే 1.20 కోట్ల మంది ఉపాధి కూలీలను ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కిందకు తీసుకురావాలని నిర్ణయించారు. ఆ మేరకు పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ఆదేశాలి చ్చారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బ్యాంకుల్లో నమోదు చేయించేలా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో కమిషనర్ సోమవారం అన్ని జిల్లాల డ్వామా పీడీలతో మాట్లాడారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రీమియం ఒక వ్యక్తికి రూ.20 చెల్లిస్తే చాలు ఆ వ్యక్తి ప్రమాదంలో చనిపోయిన పుడు రూ.2 లక్షల బీమా లభిస్తుంది. అదే విధంగా రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద రూ.450 ప్రీమియం చెల్లిస్తే పలు రకాల ప్రమాదాలకు బీమా లభిస్తుంది. ఈ రెండు పథకాల కింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలను నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. మే 1వ తేదీకల్లా రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి సంతకాలు తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకుల వద్ద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు కసరత్తు చేసి జూన్ లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసి ప్రతి ఉపాధి కుటుంబానికి భరోసా కల్పించాలని నిర్ణయించారు.

# అదుపుతప్పి బస్సు బోల్తా

తిరుపతి,ప్రైవేటు బస్సు బోల్తా పడింది. నాయుడుపేట- పూతలపట్టు ప్రధాన రహదారిలోనిరేణిగుంట మండలంలోని మర్రి గుంట సర్కిల్ వద్ద ఘటన జరిగింది. ట్రాక్టర్ ను తప్పించబోయి బస్సు బోల్తా పడింది. డిక్సన్ కంపెనీకి చెందిన ఉద్యోగులు ఉదయం షిఫ్ట్ కు 45 మంది ఉద్యోగులు డ్యూటీకి వెళుతున్నారు. ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. గాయపడిన వారిని బాలాజీ హాస్పిటల్ మరియు అమర హాస్పిటల్ కు రేణిగుంట అర్బన్ పోలీసులు తరలించారు. ప్రమాదానికి కారణం ట్రాక్టర్ డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ సర్కిల్ వద్దకు వస్తుండగా బస్సు డ్రైవర్ బస్సును తప్పించబోయి బోల్తా పడ్డ వైనం. రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎవ్వరికి పట్టని పెనుకొండ చారిత్రాత్మక ప్రాంతాలు

అనంతపురం, ఏప్రిల్ 22, విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీక్రిష్ణ దేవరాయలు ఖ్యాతి గాంచిన ప్రాంతం పెనుకొండ. శ్రీకృష్ణదేవరాయలు పెనుకొండను తన రాజధానిగా చేసుకుని పాలించాడు. రాయలు వేసవి విడిది పెనుకొండ. వేసవి విడిదిగా ఇక్కడి నుంచే పరిపాలన కొనసాగించాడు. అప్పటి రాయల కాలంలో నిర్మించిన ప్రాచీన కట్టడలు, ప్రముఖ దేవాలయాలు, నేటికి కళారంగానికి అద్దం పడుతున్నాయి. రోజుకు ఒక దేవాలయం చొప్పున సంవత్సరంనకు సరిపడే 365 రోజులకు గాను 365 దేవాలయాలను నిర్మించిన ఘనత రాయలకే దక్కుతుంది. అయితే కొన్ని కాలక్రమేణా నేలమట్టం కాగా మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని నేటికీ పూజలు, పునస్కారాలు జరుగుతూ వస్తున్నాయి. అలాంటి ఘనకీర్తి ఉన్న పెనుకొండ నేడు పాలకులు, అధికారులు పట్టించుకునేవారులేక కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడింది.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ ఒక చారిత్రాత్మక ప్రాంతం. ఇక్కడ ప్రాచీన కట్టడాలు, దేవాలయాలను కోటగోడలను వీక్షించడానికి దేశం నలుమూలల నుండి సందర్శకులు వస్తూ ఉంటారు. అంతే కాక గతంలో రాయల కీర్తిని చాటించడానికి పలు దఫాలుగా రాయల ఉత్సవాలను ప్రభుత్వం ఇక్కడ జరిపింది. అయితే ఆ ఉత్సవాలలో ప్రజా ప్రతినిధులు పెనుకొండను పర్యాటక హబ్ గా మారుస్తామని, కృష్ణదేవరాయలు నిర్మించిన కట్టడాలకు, దేవాలయాలకు భద్రతలు కల్పిస్తామని హామీలను ఇచ్చారు. అవి నేటికి అమలకు నోచుకోలేదు. పెనుకొండ దేవాలయాల కట్టడాలలో రోజురోజుకి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కొన్ని ముఖ్యమైన కట్టడాలు గగన్ మహల్, తిమ్మరుసు బందీఖానా, గాలిగోపురం, బసవన్న బావి తదితర కట్టడాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అలనాటి కళా నైపుణ్యానికి భద్రత కల్పిస్తుంది. కొన్ని కట్టడాలు గుప్తనిధుల పేరుతో ఇప్పటికే ద్వంశం చేసేశారు. వీటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకులేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యమైన కట్టడాలలో రాంబురుజు, కొండపైన నరసింహస్వామి దేవాలయం, మహామంత్రి తిమ్మరుసు సమాధి, శివాలయాలలోని భావి ఇప్పటికే గుప్తనిధుల వేటగాళ్ల చేతులలో పడి నేలమట్టమైనాయి. అవి చూడాలన్న నేటితరం వారికి ఫోటోలు తప్ప కట్టడాలు చూసే భాగ్యం లేదు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం కూడా దృష్టి పెట్టకపోవడం చర్యలు తీసుకోక పోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆనాడు విజయనగర సామ్రాజ్యం అంటేనే రాయల కీర్తిని చాటుతుంది. అప్పటికే (500 సంవత్సరాల ముందే) విజయనగర సామ్రాజ్యానికి మొదటి రాజదాని హంపి కాగా రెండవరాజదాని పెనుకొండ అని చరిత్ర చెబుతున్నది. ఇప్పటికి పెనుకొండ కోట గోడ మీద గల శాసనాలు వాటికి రుజువులు కాగా, కట్టడాల అవశేషాలు వాటికి ప్రత్యక్ష నిదర్శనాలు. క్రిష్ణదేవరాయల ఆస్థాన మంత్రి అప్పాజీని బందించిన ప్రదేశం తిమ్మరుసు బందీఖాన ఇప్పటికి పెనుకొండలో పర్యాటకులకు దర్శనం ఇస్తున్నది. ఎంతటి వేసవి కాలములోనైనా చల్లగా ఉండగల ప్రదేశం గగన్ మహల్ ఇప్పటికి సజీవ సాక్షంగా కనిపిస్తున్నది.ఆనాడు రాణి వాసాం వారు స్నానానికి కట్టబడిని స్విమ్మింగ్ పూల్ వాటిలోనికి నీటిని చేర్చడానికి నింపిని నీటిట్యాంకు లు కనపడుతున్నాయి. అవేకాక కొండను ఎక్కుతున్నప్పుడు అలసట తీర్చుకోవడానికి అక్కడక్కడ మజిలీలు (గాలిపటాలు) దర్శనమిస్తాయి.

# మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు!



కీరా దోసకాయ.. వేసవిలో కీరా దోసకాయ తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ వేసవి కాలంలో నీళ్ళు ఎన్ని తాగిన వెంటనే దాహం వేస్తుంది. కీరా దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వలన ఈ కీరా దోసకాయలు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. కీరాదోసతో ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యంగా ఈ వేసవి కాలంలో కీరా దోసకాయ పంట బాగా వస్తుంది. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే కీరా దోసకాయ తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కీరా దోసకాయ తినడం వలన జీరక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధక సమస్యను అరికడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. కీరా దోసకాయను ఆహారంలో భాగంలో చేర్చుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. ఈ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టే కీరా దోస కీరా దోసలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. కీరా దోసకాయలో ఉండే మిటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కీరా దోసకాయలలో ఉండే మిటమిన్ కే వలన ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. మరియు ఎముకలు బలంగా తయారవుతాయి.చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా కీరా దోస నివారిస్తుంది. చర్మం ముడతలు రాకుండా సహాయ పడుతుంది. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉంటుంది.. కీరాదోసతో షుగర్ కంట్రోల్ డయాబెటిస్ వ్యాధితో బాధ పడేవారికి కీరా దోసకాయ తినడం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో ఆహారంలో కీర దోస కాయను చేర్చుకుంటే మీ షుగర్ కంట్రోల్ అవుతుంది. కీరా దోసకాయలో చాలా పోషకాలు ఉండటం వలన మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. కీరా దోసకాయలను తినటం వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు రాకుండా చేస్తుంది. అయితే ఈ జబ్బులు గ్యారెంటీ మానసిక ఒత్తిడికి చెక్ మన శరీరంలో ఉన్న టాక్సిన్స్ ను బయటకు పంపి శరీరాన్ని రిపేర్ చేస్తుంది. ఎండాకాలంలో కీరా దోసకాయ శరీరంలో వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. కీరా దోస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కీరా దోసలో క్యాన్సర్ ను నిరోధించే గుణాలున్నాయి.కీరా దోస హై బీపీని తగ్గించటానికి, తలనొప్పి వంటి నొప్పుల నుండి ఉపశమనానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

# దీనిని రోజూ ఆహారంలో తీసుకుంటే.. బీపీ, షుగర్ కంట్రోల్, వెయిట్ లాస్ పక్కా!



ఆయుర్వేదంలో మన ఆరోగ్యాన్ని కాపాడే ఎన్నో రకాల పదార్థాలు ఉన్నాయి. అటువంటి వాటిలో శొంఠి ఒకటి. ఎండిపోయిన అల్లాన్ని శొంఠి అంటారు. దీనిని పొడిగా చేసి మనం పరిమిత మోతాదులో నిత్యం తీసుకుంటూ ఉంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఎన్నో పోషకాలతో కూడుకున్న శొంఠిలో మన ఆరోగ్యానికి మేలు చేసే, వ్యాధులను నయం చేసే సామర్థ్యం ఉంది. శొంఠితో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు శొంఠి పొడిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనారోగ్యాల నుండి శొంఠి రక్షిస్తుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఇన్ఫ్లుఎంజా వంటి సమస్యలను తగ్గించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడానికి కూడా శొంఠి ఉపయోగపడుతుంది. ఇది మన జీర్ణ వ్యవస్థను ఉత్తేజితం చేసి, జీర్ణక్రియ వేగాన్ని పెంచుతుంది. ఈ సమస్యలకు శొంఠితో చక్కని పరిష్కారం మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. శొంఠి వికారం, వాంతులు వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. భోజనంలో శొంఠి పొడి తీసుకుంటే మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. ఇది శరీరంలోని ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. ప్రతిరోజు గోరువెచ్చని నీటిలో కాస్త శొంఠి పొడిని కలుపుకొని ఉదయాన్నే తీసుకుంటే శరీరంలో మార్పు వస్తుంది. డయాబెటిస్ ను కంట్రోల్ చేసే శొంఠి శొంఠి కొవ్వు కరగడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఫలితంగా బరువు తగ్గుతారు.శొంఠి ఆకలిని పెంచుతుంది. శొంఠి రక్తంలో షుగర్ లెవెల్స్ ను తగ్గించి డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. అంతేకాదు నెలసరి సమయంలో వచ్చే నడుము నొప్పి, తలనొప్పులు వంటి వాటిని తగ్గించడంలో శొంఠి ఎంతగానో ఉపయోగపడుతుంది. కడుపు నొప్పిని తగ్గించడంతోపాటు కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలు తగ్గించడంలోనూ శొంఠి కీలక భూమిక పోషిస్తుంది. మండే ఎండల్లో మిమ్మల్ని కూల్ చేసే కీరా దోసతో ఆరోగ్య అద్భుతాలు! మెటబాలిజం పెంచే శొంఠి శొంఠి మన శరీరానికి వేడిని ఇవ్వటానికి సహాయపడుతుంది. మన మెటబాలిజం పెంచి, వేగంగా బరువు తగ్గేందుకు దోహదం చేసే శొంఠి నిత్యం పరిమిత మోతాదులో తీసుకోగలిగితే అన్ని విధాల లాభదాయకంగా ఉంటుంది.

# వేసవిలో బెస్ట్ పానీయం కొబ్బరినీళ్ళు.. ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు!

వేసవి కాలంలో విపరీతమైన ఎండలకు చిన్న పెద్ద అని వయస్సుతో సంబంధం లేకుండా ఎలాంటివారైనా తట్టుకోలేకపోతుంటారు. ఈ వేసవికి తట్టుకోవడానికి మన శరీరానికి కావలసిన మిటమిన్లు, పోషకాలు కొబ్బరి నీళ్లలో సమృద్ధిగా దొరుతాయి. డీ హైడ్రేషన్ ను నివారించడానికి కొబ్బరి నీళ్లు ఎంతో బాగా దోహదం చేస్తాయి. కొబ్బరి నీళ్లలో యాంటి ఆక్సిడెంట్ లు ఉంటాయి. మరియు రోగ నిరోధక శక్తినీ బలోపేతం చేయడానికి కొబ్బరి నీళ్లు దోహదపడతాయి.. కొబ్బరి నీళ్లను ఈ సమయాల్లో తాగితే మంచి ప్రయోజనం రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఉదయాన్నే అంటే పరగడుపున ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లు తాగాలి. ఈ విధంగా క్రమం తప్పకుండా తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అధిక బరువును నియంత్రిస్తుంది. పరగడుపున కొబ్బరి నీళ్ళతో రోజంతా శరీరం యాక్టివ్ గా ఉంటుంది. అలాగే ఉదయం వ్యాయామం చేసిన వెంటనే మీరు కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి కొబ్బరి నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. అలసట తగ్గుతుంది. రాళ్ళను సైతం కరిగించే శక్తి కొబ్బరినీళ్ళకు ఉంటుంది శరీరంలో వేడిని తగ్గించడానికి కొబ్బరి నీళ్లు బాగా ఉపయోగపడతాయి . వేసవి కాలంలో ఎన్ని నీళ్లు తాగిన చెమట రూపంలో నీరు వెళ్ళిపోతుంది.

# నలభై దాటాక నిత్య యవ్వనం ఉండాలంటే ఈ పద్ధతులు పాటించండి!

నాలుగు పదుల వయస్సు వచ్చేసరికి వయస్సు అయిపోతుంది అనే భావనలో మీలో వస్తుంది. ఆ భావనతోనే మీపట్ల మీరు అశ్రద్ధ చూపిస్తుంటారు. కానీ అసలైన యవ్వనం నలభైలోనే మొదలౌతుంది. ఆహార విషయంలో నియమాలను ఈ వయస్సు నుండే పాటించాలి. అతిగా కాకుండా మితంగా పౌష్టికాహారం తినాలి. అది కూడా సమయానికి తినాలి. నలభై దాటాక ఇవి చెయ్యాల్సిందే ఈ వయస్సులో శరీరానికి వ్యాయామం చాలా అవసరం. నాలుగు పదుల వయస్సు అనేది కాలానికి సంఖ్య మాత్రమే అది మీ శరీరానికి కాదు అనే భావన మీలో ఉండాలి. అప్పుడే మీరు మీలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుంటారు. ప్రతి కుటుంబంలో ఈ వయస్సులోనే ఆర్థిక ఇబ్బందులు, పిల్లల జీవితాలు చక్కబెట్టాలి అనే ఆలోచనలు ఇలా అనేకమైన ఆలోచనలు ప్రతి ఒక్కరిలో నలభై ఏళ్ళు దాటిన నుండే మొదలౌతాయి. మీ బాడీ ఫిట్ గా ఉండాలంటే ఇలా చెయ్యండి మీరు చేసే పని మీద ద్యాస వున్న మీ మెదడు అనేకమైన ఆలోచనలతో సతమతం అవుతూ ఉంటుంది. వీటన్నింటినీ వదిలి మీ మనస్సును మీ అధీనంలోకి తెచ్చుకోవడానికి,మీరు ఉత్సాహంగా ఉండడానికి మీకు రోజు మినిమం ఒక గంట కచ్చితంగా వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. ఇలా క్రమం తప్పకుండా రోజు




వ్యాయామం చేయడం వలన మీరు ఆరోగ్యంగా ఉంటారు. మీ బాడీ కూడా ఫిట్ గా కూడా ఉంటుంది. అప్పుడే మీరు యవ్వనంగా కనిపిస్తారు. యవ్వనంగా కనిపించడానికి అన్నింటికంటే ఇది ముఖ్యం అనేక మందిలో ప్రతి రోజు వెంటాడుతున్న అతి భయంకరమైన సమస్య నిద్ర లేమి. ఈ సమస్య ఉన్నవారు అనేక రోగాలతో ఇబ్బంది పడతారు. తెలిసి తెలిసి ఇలాంటి సమస్యలను మనమే కొనితెచ్చుకుంటున్నాం. నిద్రలేమి సమస్య ఉన్నవారు అసలే యవ్వనంగా ఉండలేరు. తొందరగా వయస్సు మీద పడిన వారి లాగ కనిపిస్తుంటారు.. ఖనీలివతీవట ఃఎ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి ఆరోగ్య వంతమైన జీవితానికి ప్రతి మనిషికి నిద్ర ఒక వరం లాంటిది. కంటి నిండా నిద్ర పోయేవారికి అంటే కనీసం ఏడు గంటల నుండి ఎనిమిది గంటలు పడుకునేవారికి ఒంట్లో ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా మాయమైపోతాయి. నిద్ర బాగా పోయేవారు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. యవ్వనంగా కూడా ఉంటారు. కనుక నిద్ర విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ప్రేమలో పడిన వారు జీవితకాలం యవ్వనంగా ఉంటారు ప్రేమ అని చెప్పడానికి రెండు అక్షరాలే కానీ ఈప్రేమలోనే జీవితం ఉంటుంది. కష్టం సుఖం ఈ రెండు అక్షరాలలోనే ఉంటుంది. అదే ప్రేమలో తల్లి దండ్రులను ప్రేమించండి,మీ పిల్లలను ప్రేమించండి ,మీ జీవిత భాగస్వామినీ ప్రేమించండి. సాటి మనుషులను ప్రేమించండి. ఆ ప్రేమలోనే సంతోషాన్ని వెతుక్కోండి. ఆ సంతోషమే మీ ఆరోగ్యానికి మంచి మెడిసిన్ లాగ పనిచేస్తుంది. ప్రేమతో యవ్వనం అనేక పరిశోధనలో తేలిన విషయం చాలా మంది నిపుణులు చెప్పిన మాటల ప్రకారం ప్రేమగా అన్యోన్యంగా ఉన్న దంపతులు ఎక్కువ కాలం జీవించారు అని, వారు ఎల్లపుడు యవ్వనంగా కనిపించేవారని చెప్తారు. అందుకే కోపాలు, చిరాకులు పక్కన బెట్టి ప్రేమమయ జీవనాన్ని గడిపితే యవ్వనంగా, ఉత్సాహంగా ఉంటారు. ప్రతి మనిషిలో కాస్త కళ పోషణ ఉండాలి మనుషుల్లో బొత్తిగా కళా పోషణ తగ్గిపోతుంది. ఒకప్పుడు కళలకు ఇచ్చిన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. మనిషి సంతోషంగా జీవించాలంటే కళల పట్ల, తమకు ఉన్న అభిరుచుల పట్ల ఆసక్తితో వాటికి కూడా సమయం కేటాయించాలి, ఇవి మనకు కావాల్సిన మానసిక ఉల్లాసాన్ని ఇచ్చి మనలను ప్రశాంతంగా జీవించేలా చేస్తాయి. కనుక నిత్య యవ్వనం ఉండాలంటే పైన పేర్కొన్నవి పాటించి చూడండి.

# నిశ్శబ్ద మహమ్మారి.. ప్రతి ఐదుగురిలో ఒకరికి.. సంచలన నివేదిక!

భారతదేశంలోని ప్రతి ఐదుగురిలో ఒకరికి 'సన్‌షైన్ విటమిన్' అయిన విటమిన్ డి లోపం వెంటాడుతుంది. ముఖ్యంగా దేశంలోని తూర్పు ప్రాంతాలలో ఈ సమస్య ఎక్కువగా (దాదాపు 39 శాతం) ఉందని ఒక సమగ్ర నివేదిక వెల్లడించింది. ఈ కీలక విటమిన్ లోపానికి సంబంధించిన సమస్యలను విశ్లేషిస్తూ ఢిల్లీకి చెందిన థింక్ ట్యాంకులు ప్రచురించింది. ఐక్రియర్ , అన్వాక్ ఫౌండేషన్ సంయుక్తంగా "భారతదేశంలో విటమిన్ డి లోపానికి సంబంధించిన నివేదికను రూపొంచాయి. యువత, నవజాత శిశువులు, వృద్ధులలో తీవ్రత: కౌమారదశలో ఉన్నవారు, నవజాత శిశువులు, వృద్ధులలో విటమిన్ డి సమస్య మరింత తీవ్రంగా ఉందని నివేదిక నొక్కి చెప్పింది. అంతేకాకుండా, అన్ని వయసుల మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఈ లోపానికి గురవుతున్నారని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో విటమిన్ డి లోపం ఎక్కువగా ఉందని ద్వితీయ డేటా విశ్లేషణ, విస్తృత అధ్యయనాల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక పేర్కొంది. విటమిన్ డి ప్రాముఖ్యత: విటమిన్ డి అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది ఎముకల పెరుగుదల, అభివృద్ధికి, వివిధ వ్యాధులకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, కాల్షియం, ఫాస్ఫరస్ శోషణకు చాలా అవసరం. మన శరీరం సూర్యరశ్మికి నేరుగా గురైనప్పుడు దీన్ని సహజంగా ఉత్పత్తి చేస్తుంది. చేపలు, కాలేయం, గుడ్డు పచ్చసొన వంటి కొన్ని ఆహార పదార్థాలలో కూడా ఇది లభిస్తుంది. నిశ్శబ్ద మహమ్మారి – కారణాలు అనేకం: "విటమిన్ డి లోపం లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ఒక నిశ్శబ్ద మహమ్మారి, అయినప్పటికీ ఇది ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడుతోంది" అని ఆకాష్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్, నివేదిక సహ రచయిత డాక్టర్ ఆశిష్ చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం కేవలం బలహీనమైన ఎముకలకే పరిమితం కాదని, రోగనిరోధక శక్తిని బలహీనపరచడం, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచడం, కుటుంబాలు , ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపడం వంటివి చేస్తుందని ఆయన అన్నారు. 5 5 00:00 / 01:59 ఎండ తగిలినా లోపం ఎందుకు? భారతదేశంలో ఏడాది పొడవునా సమృద్ధిగా సూర్యరశ్మి లభించినప్పటికీ, పెరుగుతున్న కాలుష్యం, పట్టణీకరణ, మారిన జీవనశైలి కారణంగా ప్రజలు ఎండకు తగినంతగా గురికావడం లేదని నివేదిక స్పష్టం చేసింది. పట్టణాల్లో అధిక వాయు కాలుష్యం అతినీలలోహిత కిరణాలను అడ్డుకోవడం వల్ల చర్మం విటమిన్ డిని సంశ్లేషణ చేయలేకపోతోంది. ఇరుకైన నివాసాలు, ఎక్కువ సమయం ఇళ్లలోనే లేదా ఆఫీసుల్లోనే గడపడం కూడా ఎండ తగలడం లేదు. అంతే కాకుండా చర్మం నల్లబడకుండా ఉండటానికి గొడుగులు, సన్‌స్క్రీన్ వాడటం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం వల్ల విటమిన్ డి లోపానికి కారణమవుతుంది. భారతీయుల చర్మంలో సహజంగా మెలనిన్ ఎక్కువగా ఉండటం వల్ల కూడా విటమిన్ డి ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ఆహార పరిమితులు, పరిష్కారాలు: విటమిన్ డి అధికంగా ఉండే ఆహార వనరులు తక్కువగా ఉండటం, ముఖ్యంగా ఆకుకూరలు, చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు పేదలకు అందుబాటులో లేకపోవడం వల్ల కూడా తగిన విధంగా ఈ విటమిన్ అందడం లేదు. పాలను ఎక్కువసేపు మరిగించడం వంటి వంట పద్ధతులు, లాక్టోస్ అసహనంవంటివి కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. కాబట్టి పాలు, నూనెతో పాటు గోధుమ, బియ్యం వంటి నిత్యావసర ఆహార పదార్థాలతో విటమిన్ డి అధికంగా ఉంటుంది. కనుక వీటిని తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలి. విటమిన్ డి సప్లిమెంట్లను జాతీయ అత్యవసర ఔషధాల జాబితా (ఔఒఇఓ)లో చేర్చాలని ఈ సంస్థలు కోరుతున్నాయి.







# మర్దానీ 3 టార్గెట్ ఫిక్స్.. ఈసారి మరింత పవర్ఫుల్



ఇండియన్ సినిమా లో ఇప్పటివరకు వచ్చిన సోలో లేడీ పోలీస్ ఫ్రాంచైజీల్లో మర్దానీ సిరీస్ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ సిరీస్ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి రాణీ ముఖర్జీ పోషించిన శివాని శివాజీ రాయ్ పాత్ర ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయింది. ఇప్పుడు ఆమె మరోసారి అదే పాత్రలో తిరిగి వస్తున్నందుకు మంచి క్రేజ్ కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2026 ఫిబ్రవరి 27న విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ తేదీకి సమీపంలో హోళీ పండగ ఉండడం విశేషం. హోళీ అనేది మంచిని ప్రోత్సహిస్తూ చెడును తుడిచిపెట్టే పండగగా భావిస్తారు. ఈ నేపథ్యాన్ని బట్టి చూస్తే, మర్దానీ 3లో కూడా మంచి లబ చెడు అనే కాన్సెప్ట్ స్పష్టంగా ఉండబోతోంది. ఈ సిరీస్‌లో శివాని పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా, యాక్షన్ ఎలిమెంట్స్ తో కనిపిస్తుందట. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌లో రాణీ ముఖర్జీ గన్ తో యాక్షన్ మూడ్‌లో కనిపించడంతో అభిమానులలో బజ్ మరింత పెరిగింది. ఇక మూవీ హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోందని మేకర్స్ తెలిపారు. శత్రువులపై యుద్ధం చేసే శివాని పాత్రలో ఆమె మరింత బలంగా కనిపించబోతోందని స్పష్టం అవుతోంది. మర్దానీ మొదటి రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. ఒకవైపు క్రిటికల్ గా ప్రశంసలు పొందిన ఈ సిరీస్.. మరోవైపు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి కలెక్షన్లు సాధించింది. ఇప్పుడు మూడో భాగంపై కూడా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈసారి కథ మరింత పవర్ఫుల్ గా ఉండబోతోందనే టాక్ వినిపిస్తోంది. రాణీ పాత్ర ఈసారి ఎలాంటి కేసుని ఛేదించనుంది? ఆమెను ఎదుర్కొనే నెగటివ్ ఫోర్స్ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ లభించింది. అభిమానులు మాత్రమే కాదు, సినీ విశ్లేషకులు కూడా ఈ మూవీపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లేడి ఓరియెంటెడ్ సినిమాలు ఇటీవల మంచి ఆదరణ పొందుతున్న నేపథ్యంలో మర్దానీ 3 కూడా విజయవంతమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో రాణీ చేసిన పెర్ఫార్మెన్స్ ఈ సినిమా హైలైట్‌గా నిలవనుంది.

# ఇండస్ట్రీలో క్రేజీ డాటర్ అండ్ మదర్!



: తెలుగమ్మాయి శ్రీలీల చలాకీతనం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ స్క్రీన్ పైనే కాదు..ఆఫ్ ది స్క్రీన్ లోనూ అమ్మడు అంతే యాక్టివ్ గా..చలాకీగా ఉంటుంది. నలుగురిలో ఇట్టే కలిసిపోతుంది. తానో హీరోయిన్ అనే భావన ఎక్కడా చూపించదు. చిన్న పిల్లలు కనిపిస్తే తాను చిన్న పిల్లలా మారిపోతుంది. తోటి నటీను టులపై సరదాగా జోకులేస్తుంది. తనపై ఎవరు జోకులేసిని వాటిని అంతే సరదాగా తీసుకుంటుంది.. మరి మామ్ తో శ్రీలీల ఎలా ఉంటుందంటే? అమ్మ అంటే చాలా భయమని ఇప్పటికే రివీల్ చేసింది. చిన్నప్పటి నుంచి ఇప్పటివరకూ అదే భయాన్ని కంటున్యూ చేస్తుందని చెప్పుకొచ్చింది. కానీ ఎంత గారం? అన్నది మాత్రం చెప్పలేదుగా. అందుకు సాక్షమే ఈ వీడియో. ఇదిగో ఇక్కడిలో కూతురుకు గారాబంగా పాయసం తినిపిస్తూ కుమార్తెపై ప్రేమను చాటుకుంది. ఆ సమయంలో శ్రీలీల అమ్మను ఆటపట్టిస్తూ మరీ పాయసం తింటుంది. మమ్మి స్పూన్ నోటి దగ్గర పెడితే కూతురు మూతి అటు ఇటు తిప్పుతు మారాం చేస్తుంది. హీరోయిన్- హీరోయిన్ తల్లికి సంబంధించి ఇలాంటి వీడియో బయటకు రావడం ఇదే తొలిసారి. సాధారణంగా హీరోయిన్ షూటింగ్ కి వచ్చిందంటే వెంట వాళ్ల అమ్మలు కూడా ఉంటారు. కుమార్తెకు సంబంధించిన కొన్ని పనుల్లో మామ్ లు కల్పించుకుంటారు. కానీ ఇలా స్పూన్ తో తినిపించడం..మారాం చేయడం వంటివి వెరీ రేర్. ఈ విషయంలో శ్రీలీల- అండ్ మదర్ క్రేజీగా ఉన్నారు. మామ్ ఎంత దండించినా? కూతురంటే ఎంత ప్రేమ అనడానికి ఈ ఒక్క సాక్ష్యం చాలు. శ్రీలీల మమ్మి కూడా ఈ మధ్య కాలంలో ఆమె నటించిన సినిమా ఈవెంట్లలలో తరుచూ కనిపిస్తోన్న సంగతి తెలిసిందే.

# వాళ్లు ఇకపై నోళ్లు మూసుకుంటారా?


తమిళ్ స్టార్ కపుల్ సూర్య, జ్యోతిక మధ్య గొడవలు, అందుకే జ్యోతిక ముంబై వెళ్లి పోయింది అంటూ అప్పట్లో పుకార్లు షికార్లు చేశాయి. ఎన్ని విధాలుగా జ్యోతిక, సూర్యలు ఆ వార్తలను కొట్టి పారేసినా కూడా మళ్లీ మళ్లీ అవే పుకార్లను కొందరు పని గట్టుకుని ప్రచారం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇన్నాళ్ల వైవాహిక జీవితం తర్వాత సూర్యకు దూరంగా జ్యోతిక ముంబై వెళ్లడం వెనుక ఉద్దేశం ఏంటి అంటూ లేని పోని అనుమానాలతో చాలా మంది సోషల్ మీడియాలో వీరిద్దరి గురించి విషపు ప్రచారం చేశారు. అయినా కూడా వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి, ఇద్దరు వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు, వారి సన్నిహితులు చెబుతూ వచ్చారు. ఒక్కటైన ముద్దుగుమ్మలు జ్యోతిక హిందీ సినిమాలతో



బిజీ కావడంతో తమిళనాడుకు దూరం కావాలని భావిస్తుందేమో అంటూ కొందరు కామెంట్స్ చేశారు. మొత్తానికి జ్యోతిక, సూర్య గురించి రకరకాలుగా పుకార్లను పుట్టించిన వారికి చెంప పెట్టు అన్నట్లుగా తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు ప్రత్యక్షం అయ్యాయి. ఆ ఫోటోలను జ్యోతిక సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. సూర్య, జ్యోతిక దంపతులు కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంను సందర్శించారు. అక్కడి ఆచారం మేరకు జ్యోతిక చాలా పవిత్రంగా పూజలో పాల్గొన్నారు. ఆమెను చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అయ్యారు. చీర కట్టులో ఆమె గుడిలో మహాలక్ష్మి గా కనిపించారు అంటూ పలువురు కామెంట్ చేశారు. కామాఖ్య అమ్మవారి ఆలయంలోనూ జ్యోతిక, సూర్యలు ప్రార్థనలు చేశారు. ఇద్దరు చాలా సన్నిహిత్యంగా, అన్యోన్యంగా ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జ్యోతిక ముదురు ఎరుపు రంగు చీర కట్టులో కనిపించారు. వారు చాలా ప్రశాంతంగా కనిపించడం మాత్రమే కాకుండా సంతోషంగానూ కనిపించారు. ఈ సెలబ్రెటీ కపుల్ సోషల్ మీడియాలో ఉన్న పుకార్లకు ఈ ఫోటోలతో ఫుల్ స్టాప్ పెట్టినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంఇ. ఇకపై అయినా ప్రతి ఒక్కరూ వీళ్ల గురించి తప్పుగా మాట్లాడటం మానేస్తారనే అభిప్రాయంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు హీరోయిన్‌గా వరుస సినిమాలు చేసిన జ్యోతిక మధ్యలో ఫ్యామిలీ వల్ల సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. మళ్లీ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారింది. ఇక కంగువా సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన సూర్య ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాడు. ప్రస్తుతం రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా రెట్రో సినిమా ఉంటుంది అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. సూర్య, జ్యోతిక విడివిడిగా నటించిన సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. ఈ సమయంలో వీరు దైవ దర్శనం చేసుకోవడంతో సినిమాల సక్సెస్ కోసం అనే ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా వీరిద్దరు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా వైవాహిక జీవితంలో చాలా సంతోషంగా ఉండటం ఫ్యాన్స్‌కి ఊరటనిచ్చే అంశం. వీరిద్దరు పుకార్లకు చెక్ పెట్టే విధంగా ఒక సినిమాలో కలిసి నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. అది ఎప్పటికి సాధ్యం అవుతుందో చూడాలి.


# రామాయణ కోసం హాలీవుడ్‌ని దించేస్తున్న రెహమాన్!

భారతీయ పురాణ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. వివిధ భాషల్లో ప్రముఖ నటీనటులు ఈ ఇతిహాసం ఆధారంగా సినిమాలు చేశారు. దీంతో చాలా జనరేషన్‌లకు రామాయణ ఇతిహాసం పుస్తకాల్లోనే కాకుండా సినిమాల రూపంలోనూ పరిచయమై ఆకట్టుకుంది. ఈ కథని తెరపై ఆవిష్కరించిన ప్రతిసారి ప్రేక్షకుల్ని రామాయణం' ఆకట్టుకుంది. ప్రేక్షకుల నీరాజనాలందుకుంది. అయితే ప్రభాస్ శ్రీరాముడిగా నటించిన 'ఆదిపురుష్' మాత్రం విమర్శల్ని ఎదుర్కొంది. ఒక్కటైన ముద్దుగుమ్మలు వాల్మీకి రామాయణం ఆధారంగా ఓం రౌత్ రూపొందించిన ఈ సినిమా 2023లో విడుదలై ఓ కామిక్ సినిమాలా ఉందని, హనుమాన్, రావన్ క్యారెక్టర్లని డిజైన్ చేసిన తీరు, రామాయణాన్ని తెరకెక్కించిన తీరు అవమానకరంగా ఉందని పలువురు చిత్ర బృందంపై విమర్శలు చేశారు. ఈ మూవీ తరువాత రామాయణం నేపథ్యంలో రూపొందుతున్న సినిమా 'రామాయణ'. నితీష్ తివారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తున్నారు. యష్ రావణ్‌గా, సన్నిడియోల్ హనుమంతుడిగా నటిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఫస్ట్ పార్ట్ దాదాపుగా చివరి దశకు చేరుకుంది. త్వరలో యష్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ కోసం హాలీవుడ్ టెక్నీషియన్‌లని రంగంలోకి దించేస్తున్నారు. ఇప్పటి వరకు 'రామాయణ' ఇతిహాసం నేపథ్యంలో వచ్చిన సినిమాలకు పూర్తి భిన్నంగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మూవీని నితీష్ తివారి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఆయనతో పాటు హాలీవుడ్ ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మర్ సంగీతం అదిస్తున్నాడు. ఇటీవల ఆయన సంగీతం అందించిన ద క్రియేటర్, డ్యూన్ పార్ట్ 2, ముఫాసా: ది లయన్ కింగ్ సినిమాలకు సంగీతం అందించారు. దీంతో 'రామయణ'కు రెహమాన్‌తో కలిసి ఆయన అందించనున్న మ్యూజిక్ ఏస్థాయిలో ఉండనున్నాయని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే 'రామాయణ పార్ట్ 1'ని వచ్చే ఏడాది దీపావళికి రిలీజ్ చేయనుండగా, పార్ట్ 2ను 2027 దీపావళికి రిలీజ్ చేయబోతున్నారు.



# రెసిల్ మేనియాలో రానా.. ఫస్ట్ ఇండియన్ యాక్టర్ గా రికార్డ్!

రెసిల్ మేనియా గురించి అందరికీ తెలిసిందే. రెజ్లింగ్ లో అదే పెద్ద ఈవెంట్ కాగా.. ఏడాదికి ఒకసారి జరుగుతోంది. ఇప్పుడు రెజిల్ మేనియా 41వ ఈవెంట్ కు టాలీవుడ్ యంగ్ హీరో కమ్ ప్రొడ్యూసర్ రానా హాజరయ్యారు. అందుకు సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలు.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతున్నాయి. అయితే రెజిల్ మేనియాలో పాల్గొన్న తొలి ఇండియన్ సినీ సెలబ్రిటీగా రానా దగ్గుబాటి ఘనత సాధించారు. లాస్ వెగాస్ లో జరిగిన రెజ్లింగ్ ఈవెంట్ లో రానా పాల్గొని.. చిచిఇ అభిమానులను ఉత్సాహపరచడమే కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షించారు. స్టైలిష్ వైట్ అండ్ బ్లాక్ ఔట్ ఫిట్ లో రానా కనిపించారు. ఈవెంట్ జరుగుతున్న సమయంలో హోస్ట్.. రానా గురించి మాట్లాడారు. రానా రెసిల్ మేనియాలో ఉన్నారు.. రానా నాయుడు నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్నారు అని హోస్ట్ తెలిపారు. అయితే రెసిల్ మేనియా 41వ ఈవెంట్ కు హాజరవ్వడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ అని రానా వెల్లడించారు. చిచిఇ మనందరి బాల్యంలో భాగమని అన్నారు. ఇప్పుడు చిచిఇని ప్రత్యక్షంగా చూడడం.. వరల్డ్ స్టేజ్ పై భారత్ కు ప్రాతినిధ్యం కల్పించండం.. అదే సమయంలో నెట్ ఫ్లిక్స్ లో చిచిఇ, రానా నాయుడు స్ట్రీమింగ్ అవ్వడం.. ఇది ఫుల్ ఫిల్ ఫీలింగ్ అని తెలిపారు రానా. అయితే టాలీవుడ్ హల్క్ కు రెజ్లింగ్ అంటే చాలా ఇష్టమట. ఇప్పటికే ఆయన పలువురు రెజ్లర్లను కూడా మీట్ అయ్యారని వినికిడి. ఆయన చివరిసారిగా హీరోగా విరాట పర్వం మూవీ చేశారు. ఆ తర్వాత లీడ్ రోల్ లో మరో సినిమాతో సందడి చేయలేదు. రీసెంట్ గా కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీ కాంత్ వేట్టయాన్ మూవీలో కనిపించారు. గత ఏడాది దసరా కానుకగా రిలీజ్ అయిన ఆ సినిమాలో తన యాక్టింగ్ తో మెప్పించారు. అయితే 41వ రెజ్లింగ్ మేనియా ఏప్రిల్ 19-20 తేదీల్లో జరిగింది. ముందు నుంచి గెస్ చేసినట్లే ఫేమస్ రెజ్లర్ జాన్ సేనా అదరగొట్టారు. కోడీ రోడ్జా పై జాన్ సేనా విజయం సాధించి 17 టైటిళ్లతో అత్యధిక సార్లు చిచిఇ వరల్డ్ టైటిల్స్ గెలిచిన రెజ్లర్ గా రికార్డ్ క్రియేట్ చేశారు. అలాంటి క్రేజీ ఈవెంట్ ను రానా ప్రత్యక్షంగా విట్నెస్ చేయడం విశేషమనే చెప్పాలి.



# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## తెదేపా సీనియర్ నాయకులు, జీడిఎంఎం విద్యాసంస్థల చైర్మన్ గురువింద పల్లి ప్రసాద్ గారికి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పరామర్శ,



నందిగామ(విజయ సారధి, ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):నందిగామ పట్టణం డివిఆర్ కాలనీ నందు మంగళవారం నాడు అనారోగ్య కారణంగా స్వగృహంలో విశ్రాంతి తీసుకొనుచున్న తెదేపా సీనియర్ నాయకులు, జీడిఎంఎం విద్యాసంస్థల చైర్మన్ గురువిందపల్లి ప్రసాద్ గారిని కూటమి నేతలతో కలసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా ఇంటి వద్దనే తగిన జాగ్రత్తలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

## పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం లో ఉద్రిక్తత..

### కిరోసిన్ పోసుకుని ఇద్దరు యువకులు ఆత్మహత్యాయత్నం

భద్రాద్రి కొత్తగూడెం..ఏప్రిల్ 22, పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల పరిధిలో జగన్నాధపురం లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు..

# నిల్వ చేసిన మేక మాంసం సీజ్ చేసిన జగపతి నగరం గ్రామ పంచాయితీ అధికారులు

.కాకినాడ(విజయ సారధి): నిల్వ ఉంచిన మేక మాంసం విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయితీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం జగపతినగరం గ్రామంలో మొగ్గ సింహాచలం అనే లైసెన్స్ ఉన్న మాంసం దుకాణంలో రొట్టా ఏసుబాబు అనే విక్రయ దారుడు నిల్వ ఉంచిన మాంసాన్ని అమ్ముతున్నాడనే దాస్యం ప్రభాకర్ అనే కొనుగోలుదారుడు పంచాయతీ అధికారులకు ఫిర్యాదుతో చేయడంతో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు,పంచాయితీ అధికారులు విచారణ నిర్వహించారు. అనంతరం చర్యలు చేపట్టారు.మార్కెట్లో మేక మాంసానికి ఉన్న డిమాండ్ కారణంగా వ్యాపారులు ఇతర గ్రామాల్లో అమ్ముడుపోని మాంసాన్ని నిల్వ చేసి రెండు




మూడు రోజుల తర్వాత కూడా ప్రజలకు విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి.అయితే మాంసాన్ని తనిఖీ ముద్ర వేసే అధికారుల కళ్లుగప్పి అక్రమ వ్యాపారులు కల్తీ మాంసాన్ని విక్రయిస్తున్నారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ కొనుగోలుదారుడు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు మాంసం దుకాణంలో తనిఖీలు చేపట్టగా నిల్వ ఉంచిన మేక మాంసాన్ని అమ్ముతున్నట్లు నిర్ధారణ కావడంతో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ఆదేశాలతో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం దుకాణం లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.మాంసం నుండి భరించలేని దుర్వాసన వెదజల్లడంతో సుమారు 5 కేజీల మాంసాన్ని స్వాధీనం చేసుకుని పూడ్చి పెట్టినట్లు ఆయన తెలిపారు. మేక మాంసం క్వాలిటీ గా ఉండాలంటే పశుసంవర్ధక శాఖ అధికారులు ఆధీనంలో పరిశీలించిన తర్వాతే మార్కెట్లో అమ్మకాలు జరిగేందుకు పంచాయతీ అధికారులు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మద్దాల మణికంఠ స్వామి,పంచాయితీ వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ

శ్రీశైలం(విజయ సారధి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం, త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకుని మద్దతు ధర పొందాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

పెంటపాడు ఏప్రిల్ 22 పెంటపాడు మండలం పడమర విప్పరు గ్రామంలోని రైతు సేవ కేంద్రమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతు సేవ కేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోనె సంచులు స్టాకు ఉన్నాయా, ఏ మిల్లుల నుండి తీసుకు వస్తున్నారని ఆరా తీశారు. చిరిగిన సంచులు ఉన్నాయా ఉంటే వెంటనే పరిశీలించి తీసుకు వచ్చిన మిల్లుకు తిరిగిపంపి వాటి స్థానంలో కొత్తవి తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు తీసుకోవాలని అన్నారు. రైతు యొక్క వేలిముద్ర ద్వారా ట్రక్ షీట్ వేసే సమయంలో



ఎఫ్.టి.ఓ లను కూడా తీయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం వెంటనే దిగుమతి అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యమును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ధాన్యం కొనుగోలు విధానంలో ఏటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యమును విక్రయించడం వలన మిల్లులకు దిగుమతి చేసిన 48 గంటలకు ముందే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని రైతులు సంతోషాన్ని వ్యక్తపరిస్తూ తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యమును రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకొని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యమును ఎక్కువగా ఆరబెట్టవద్దని నూకఅయ్యే అవకాశం ఉంటుందన్నారు. 17 శాతం తేమకు మించకుండా రైతు సేవా కేంద్రం ద్వారా విక్రయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ సందర్భంలో తహసిల్దార్ సీతారత్నం, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.పార్ధసారథి, సొసైటీ సెక్రటరీ ప్రసాద్, వీఆర్వో కనకదుర్గ, వి ఏ ఏ, రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఆ రోజే అతి త్వరలోనే లోగో ఆవిష్కరణ

అప్పట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డులు ఇస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆ ముచ్చటే లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ ని నభూతో న భవిష్యత్తు అన్నట్టు జరుపుతామని చెప్పుకొచ్చింది. నేడు గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డుల మీడియా సమావేశం జరగగా, ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ జయసుధ.. పలువురు పాల్గొన్నారు.హెచ్ఐసీసీ వేదిగా జూన్ 14న తెలంగాణలో గద్దర్ సినీ అవార్డులు ప్రదానోత్సం చేస్తామని దిల్ రాజు అన్నారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ తీరుగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది. ఈ అవార్డ్ వేడుక గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుకునేలా ఈవెంట్ నిర్వహించాలని కమిటీ సభ్యులకి, అధికారులకి భట్టి విక్రమార్క సూచించారు. సినిమా అవార్డుల ఫంక్షన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు . తెలంగాణ రాష్ట్రంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ పుట్టడం మన అదృష్టం అని, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారని కొనియాడారు భట్టి విక్రమార్క.గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులు ప్రవేశపెట్టడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. తన గళంతో తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసిన ఆయన మన తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఊపిరి పోశారు

# లక్ష కోట్ల పనులకు మోడీ శంకుస్థాపనలు

అమరావతి, ఏప్రిల్ 22,ఏపీ రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ తెలిపింది. మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లతో పాటు జన సమీకరణ, ట్రాఫిక్ కంట్రోల్, ప్రజలకు కల్పించాల్సిన ఇతర ఏర్పాట్లపై మంత్రి వర్గ ఉప సంఘంలో చర్చించారు.ఇప్పటికే ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు వేర్వేరుగా బాధ్యతలు అప్పగించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని పాల్గొనే అన్ని కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. ప్రధాని మోదీ అమరావతిలో లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేస్తారని, ఆ తర్వాత పనులు శరవేగంగా జరుగుతాయని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు."ప్రధాని మోదీ వచ్చే నెల 2న మధ్యాహ్నం 3 గంటలకు అమరావతికి వస్తారు. సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుంది. జన సమీకరణపై చర్చ జరిగింది. ట్రాఫిక్ కంట్రోల్ పై సీఆర్డీఏ, నేషనల్ హైవేస్ తో చర్చ జరిగింది. అధికారులకు వర్క్ ఎలాట్ మెంట్ జరిగింది. 5లక్షల మంది జనం వస్తారని అంచనా" అని మంత్రి నారాయణ తెలిపారు.కోసం రైతులు భూమి ఇచ్చారు. వారికి ధన్యవాదాలు తెలిపే వేదికగా మోదీ సభ ఉంటుంది. వివిధ నియోజకవర్గాల నుంచి నేతలు, క్యాడర్ సామాన్య జనం హాజరవుతారు" అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు."లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్ట్స్ కు ప్రధాని ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వ కీలక ప్రాజెక్ట్ లో అమరావతి ఒకటి. రేపటి ప్రధాని టూర్ లో అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలి. అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధులు వస్తారు" అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

# అధికారులు సమన్వయంతో పుష్కర పనులు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 22,సరస్వతి పుష్కరాలు మన జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్కరాలు కావడంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గోదావరి నదిలో నీటి సామర్థ్యం నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. గడిచిన 21 రోజుల నుండి నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామని, 13 సెంటి మీటర్లు నీరు తగ్గినట్లు తెలిపారు. గత మే నెలలో గోదావరి నీటి మట్టం 94 మీటర్ల 540 సెంటి మీటర్లు ఉన్నట్లు తెలిపారు. నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేస్తుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

### సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 22, రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరో సారి ఘాటు వ్యాఖ్యలు

జగిత్యాల ఏప్రిల్ 22, జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో మాజీమంత్రి జీవన్ రెడ్డి పాల్గోన్నారు. పేరు తీయకుండా ఎమ్మెల్యే సంజయ్ పై హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ లోకి స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చావ్. అభివృద్ధి ముసుగు తొడిగి పార్టీ లోకి వచ్చావ్ . నా కన్నా నీకు ఎక్కువ అనుభవం ఉందా అని ప్రశ్నించారు.ఏం.. నాకు అభివృద్ధి చేత కాదా . నీలాగా నేను నియోజకవర్గం లో పోటీ పడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం ల తో పోటీ పడ్డా . అప్పటి వైస్సార్ కు దీటుగా పని చేశా. పులివెందులలో ఏం ఉంటే.. జగిత్యాల కు అవే తెచ్చా . నడిచే వాళ్ళ కాళ్ళ లో కట్టెలు పెడతావా . ఏందీ నువ్వు ఇక్కడ చేసేదని అన్నారు.

# కర్రి గుట్టల వైపు కగార్ ఆపరేషన్..

### కర్రి గుట్టల పై భారీగా మోహరించిన భద్రత బలగాలు..

ములుగు ఏప్రిల్ 22, ములుగు ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లోని కర్రి గుట్ట అటవీ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది.ములుగు జిల్లా వెంకటాపురం మండలం కర్రి గుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం తో సుమారు 3 వేల మంది పోలీసు భద్రత బలగాలు కర్రి గుట్ట అటవీ ప్రాంతాన్ని చుట్టూ ముట్టారు.అటు ఛత్తీస్ ఘడ్ లో వరుసగా జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు తప్పించుకుని తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోకి వస్తున్నారని ఈ నేపధ్యంలోనే మావోయిస్టులు కర్రి గుట్టల వైపు వచ్చారని పక్కా సమాచారంతో పోలీస్ భద్రత బలగాలు కర్రి గుట్టలను చుట్టి ముట్టారు.

విజయ సారథి

బుధవారం 23-04-2025

## రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా పటిష్ట చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది:ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా/నందిగామ(విజయ సారథి, ప్రతినిధి సిరివెళ్లనాగరాజు):లింగాలపాడు గ్రామం నందు 4 లక్షల 25 వేల రూపాయల అంచనాతో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అభివృద్ధిపరచిన క్రీడా మైదానాలను విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం, కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, క్రీడలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తంగిరాల సౌమ్య తెలియపరిచారు. డాక్టర్ సర్వేపల్లి విద్యా కిట్లను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోపల పాఠశాలలకు అందుతాయని తెలిపారు.విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న 6,7,8,9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు హోలిస్టిక్ కార్డులను స్కూల్ యాజమాన్యంతో కలిసి పంపిణీ చేశారు. తరగతి వారీగా ప్రధమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన విద్యార్థి విద్యార్థులను తంగిరాల సౌమ్య అభినందించినారు.పాఠశాల ఇతర అవసరాలు అభివృద్ధికి తన కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు.

## కర్నూలు రేంజ్ పోలీసులకు క్రీడా పోటీలు

క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసేందుకే ఈ క్రీడా పోటీలు

- క్రీడా పోటీలను ప్రారంభించిన ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్

త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు జరగనున్నాయి.

ఆయా రేంజ్ లనుండి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు.



కర్నూలు(విజయ సారథి):కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడల పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న పోలీసు సిబ్బందికి అవకాశం కల్పించారు. ఈ సంధర్భంగా కర్నూలు (కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాలు) రేంజ్ పోలీసులకు కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో క్రీడల పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడల పోటీల ఎంపిక 3 రోజుల పాటు జరగనున్నాయి. పుట్ బాల్,వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్, క్రికెట్, బాస్కెట్ బాల్ వంటి వివిధ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నారు. పోలీసు సిబ్బందికి క్రీడలు మరియు వ్యాయామం చాలా అవసరం, ఇది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జూటూరు రవి నియామకం

కర్నూలు(విజయ సారథి):జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కర్నూలుకు చెందిన జూటూరు రవి నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ కమిటీలో సభ్యునిగా చోటు దక్కింది. ఈ మేరకు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కొత్త కమిటీని ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ మరియు కమిటీ ఛైర్మన్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త కమిటీ రెండేళ్ల పాటు ఉంటుంది. కమిటీలో స్థానం దక్కించుకున్న జూటూరు రవి మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తనను అన్నివిధాలుగా ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌కు.. ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానని చెప్పారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

### మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించిన ఉమ్మడి కర్నూలు జిల్లా జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్.




నంద్యాల(విజయ సారథి):అటవీశాఖ లో పనిచేస్తున్న - ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇచ్చారు. నేడు బనగానపల్లెలోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది రాష్ట్రంలోని అటవీశాఖలో 15 - 20 సంవత్సరాలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ లుగా పని చేస్తున్న తమకు ఎటువంటి ప్రమోషన్స్ దక్కలేదని వారు తమ సమస్యను వివరించడం జరిగింది.తెలంగాణలో కల్పించిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో సైతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ల నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ ల ప్రమోషన్ కోటా ను 50% నుండి 85% కు పెంచేందుకు సహకరించాలని మంత్రిని కోరడం జరిగింది.. అలాగే పోలీస్ శాఖ మాదిరి అటవీశాఖలో సైతం 15 రోజులు అదనపు ఎర్నడ్ లీవ్స్ అమలు పరచాలని కోరడం జరిగింది.. తద్వారా అటవీ శాఖలో పని చేస్తున్న దాదాపు 2 వేల మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు న్యాయం జరుగుతుందని వారు ఆకాంక్షించారు.. అటవీశాఖ అధికారులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేయడం జరిగింది.

## నాటు సారా స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దాడులు

కర్నూలు(విజయ సారథి): పట్టణంలోని బంగారుపేటలో నాటుసారా స్థావరాల పై పోలీసు ఎక్సైజ్ పోలీసులు కలిసి విస్తృతంగా దాడులు.? భారీగా పట్టుబడిన 65 లీటర్ల నాటుసారా.? 1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం .సదరు బెల్లం ఊట నీలి షికారి భాగ్యమ్మ పై కేసు నమోదు చేయడమైనది.కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం కర్నూలు నగరంలోని బంగారుపేట లో నాటుసారా స్థావరాల పై కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు , ఎక్సైజ్ సూపరింటెండ్ సుధీర్ బాబు , అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణరెడ్డి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు , మన్సురుద్దీన్,



నాగశేఖర్ ఎక్సైజ్ సిఐలు చంద్రహాస్, జయరాం నాయుడు, క్రిష్ణ, 5 బృందాలుగా ఏర్పడి దాడులు చేయడమైనది ఈ దాడులలో 65 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకోవడమైనది మరియు 1350 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం చేయడమైంది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలన ఆవశ్యకత గురించి మరియు నాటు సారా వలన వచ్చు అనర్థాల గురించి తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నాటుసారా జోలికి వెల్లరాదని సూచిస్తూ, నాటు సారా తరచుగా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు ఎక్సైజ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. నాటుసారా తయారి, విక్రయాలు ఇక నుండి మానుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ (ఎన్ఫోర్స్మెంట్ ) కర్నూలు మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు బంగారు పేట వాసులను ఉద్దేశించి హెచ్చరించడమైనది.

## నవమి మెన్ హెయిర్ స్టైల్ వారి దాతృత్వం

### నేటి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని పిల్లలకు కేశాలంకరణ చేసి పిల్లల కోసం దోసపండ్లు వితరణ





తిరుపతి(విజయ సారథి): అనాధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు నవమి మెన్స్ హెయిర్ స్టైల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా హెయిర్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ తరఫున ఫౌండర్ ఎంపీ ఆనందన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు,జనరల్ సెక్రటరీ కవితారాణి దుస్సా లువాతో సత్కరించారు. అనంతరం రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సొంత లాభం కొంతమంది తోటి వారికి తోడ్పడఓయ్ అనే సూక్తి ని నమ్మి తమకు ఉన్నంతలో కొంత సేవ చేస్తున్నామని. ప్రతి నెల మన సంస్థ లోని కొంతమంది పిల్లలకు మేము ఉచితంగా కేశాలంకరణ చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నవమి మెన్స్ సెలూన్ మేనేజర్ కావేరి, వారి సిబ్బంది మరియు చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

### ఈనెల 23వతేదీన న్యూఢిల్లీలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ నిర్వహించే సన్నాహక సమావేశానికి హాజరుకానున్న జిల్లా కలెక్టర్

అనంతపురం(విజయ సారథి):అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. యుపిఎస్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష - 2025 మే 25వతేదీకి షెడ్యూల్ చేయడం జరిగింది. న్యూఢిల్లీలోని యుపిఎస్సీ, ఎంపీ హాల్ లో ఈనెల 23వతేదీన బుధవారం సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ సన్నాహక సమావేశం నిర్వహించనుండగా, అనంతపురం జిల్లా నుంచి ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ హాజరుకానున్నారు. భారతదేశంలోని 77 జిల్లాల నుంచి జిల్లా కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అనంతపురం, తిరుపతి,



విజయవాడ, విశాఖపట్నం జిల్లాల నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు..!

### జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప(విజయ సారథి):దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలాని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు.×× ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమైటీ సభ్యులకు సూచించారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబందిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వడదెబ్బతో మరణించిన వారికి రూ.4 లక్షల నష్టపరిహారం: మంత్రి అనిత



అమరావతి(విజయ సారథి, ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):ఏపీ హోంమంత్రి అనిత మంగళవారం సీడీఎంఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడగాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రజలకు ఎండలు, వడగాల్పులపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీడీఎంఏ డైరెక్టర్ మాట్లాడుతూ.. తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నామని, వంద రోజుల యాక్షన్ ప్లాన్తో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com